RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




03 జూలై 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:29



ప్రజాబలం

03 జూలై 2025 గురువారం


# అపురూప కళాకారుడు బివి పట్టాభిరామ్

ప్రముఖ ఇంద్రజాలికుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు బి వి పట్టాభిరామ్ మంగళ వారం గుండె పోటుతో మృతి చెందడంతో ఒక గొప్ప అపూర్వ అపురూప కళాకారుడిని తెలుగు కళామతల్లి కోల్పోయింది.బి.వి. పట్టాభిరామ్ (భావరాజు వేంకట పట్టాభిరామ్) తెలుగు ప్రజలకు సుపరిచితమైన మానసిక విజ్ఞాన ప్రసారకుడు. వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా, హిప్నాటిస్టుగా, రచయితగా, ఇంద్రజాలికుడిగా, ప్రసంగకర్తగా, సమకాలీన మానవ మనస్సు రహస్యాలను అన్వేషించిన అభ్యుదయవేత్తగా భారతదేశం మొత్తంలో పేరుగాంచారు. ఆయన అంతఃప్రయాణం వేలాది మందికి వెలుగునివ్వగా, బాహ్య ప్రపంచంలో అనేక రంగాల్లో తనదైన ముద్ర వేసిన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ, లక్ష్మీకాంతమ్మ దంపతులకు పుట్టిన పట్టాభిరామ్ 15 మంది సంతానంలో ఒకరు. బాల్యంలోనే జ్ఞాపకశక్తి, విశ్లేషణా బలంతో గరిష్ట స్థాయికి ఎదిగే వాడని గురువులు గుర్తించారు. కాకినాడలో ఉన్నత విద్య చదువుతూ, ఇంద్రజాల కళపై ఆకర్షితుడయ్యారు. అప్పుడు ప్రముఖ మాంత్రికుడు ఎంబేర్ రావు వద్ద శిక్షణ తీసుకుని మాయాజాలం నేర్చుకున్నారు. విద్యాభ్యాసంలో ఆయన బహుశాఖా ప్రతిభ స్పష్టంగా కనిపించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీహెచ్‌డీ, ఇతర పలు రంగాల్లో కూడా స్నాతకోత్తర విద్యను అభ్యసించారు. హిప్నోథెరపీ, యోగా, కౌన్సిలింగ్, జర్నలిజం వంటి విభిన్న రంగాల్లో పీహెచ్‌డీలు, డిప్లొమాలను పూర్తి చేసి, అవి అన్ని సమాజ సేవకు వినియోగించారు. పట్టాభిరామ్ తన జీవితం మొత్తాన్ని వ్యక్తిత్వ వికాసానికి అంకితం చేశారు. విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వంటి అనేక వర్గాలకు ప్రత్యేక శిక్షణా తరగతులు, అవగాహనా సదస్సులను నిర్వహించారు. ఆయన మాటల్లో మంత్రసక్తి ఉంది. "మనస్సుని గెలిచేవాడే జీవితాన్ని గెలవగలడు" అన్న ఆయన సందేశం జనసామాన్యంలో విస్తరించింది. ఆకాశవాణి, దూరదర్శన్, వివిధ టీవీ చానెల్లు, వర్క్‌షాపులు, శిక్షణా శిబిరాల ద్వారా ఆయన సందేశం లక్షల మందికి చేరింది. హిప్నాటిజం పట్ల ఉన్న అపోహలను తొలగించి, దీనిని ఒక మానసిక చికిత్సా పద్ధతిగా ప్రజలకు అందించారు. "సంస్కార హిప్నోథెరపీ" అనే రూపంలో భావోద్వేగ శుద్ధిని సాధించే మార్గాలను పరిచయం చేశారు. ఆయన హిప్నోథెరపీ ప్రదర్శనలను చూసినవారికి అది మంత్రిక విద్య కాదు, మనోవైద్య విధానమని స్పష్టమైంది.వైద్య రంగంలో కూడా ఆయన సేవలు విశేషం. క్యాన్సర్, ఫోబియా, డిప్రెషన్, నిద్రలేమి వంటి అనేక సమస్యలకు హిప్నోథెరపీ ద్వారా పరిష్కారాలు సూచిస్తూ డాక్టర్లతో కలిసి పనిచేశారు. ఆయుర్వేద, యోగా, మానసిక చికిత్సల సమన్వయంతో ప్రత్యేక మోడల్‌ను అభివృద్ధి చేశారు.రచయితగా ఆయన రచనలు లక్షలాది పాఠకుల జీవితాల్లో మార్పు తీసుకు వచ్చాయి. "విజయం నీ చేతుల్లోనే", "ఆత్మ విశ్వాసమే ఆయుధం", "ఆలోచనలే ఆయుధాలు", "జీవిత వికాస మార్గం", "మీరు విజేతలు కావచ్చు", "సమర్థమైన చదువు ఎలా చదవాలి?", జుఇఝువి టముఖీ ని ఎలా జయించాలి?" వంటి పుస్తకాలు ప్రత్యేకంగా గుర్తించ దగినవి. ఈ రచనలు తెలుగుతో పాటు ఇంగ్లీషు, తమిళం, కన్నడ భాషల్లోనూ వెలువడ్డాయి. 1990లలో ఆంధ్రప్రభ సచిత్రవార పత్రికలో "బాలలకు బంగారుబాట" శీర్షికతో బాలల అభ్యుదయానికి రచనలు చేశారు. "బాలజ్యోతి" పత్రికలో "మాయావిజ్ఞానం" పేరిట ఇంద్రజాలంలోని శాస్త్రీయ కోణాన్ని తెలియజేశారు.పట్టాభిరామ్ అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందారు. అమెరికా, ఆస్ట్రేలియా, మలేషియా, సింగపూర్, అరబ్ దేశాల్లో వర్క్‌షాపులు నిర్వహించి భారతీయ సైకాలజీ విజ్ఞానాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. విద్యార్థులకు, టీచర్లకు, మేనేజర్లకు, వైద్యులకు – వర్గం లేకుండా ప్రతి ఒక్కరికి జీవితానుభవాలతో మేళవించిన ఆత్మవిశ్వాసాన్ని అందించారు.సినిమా రంగంలో కూడా ఆయన ఆకస్మికంగా కనిపించినా, నటుడిగా తక్కువ సన్నివేశాల్లో తన అభినయ ప్రతిభను చూపించారు. ఇంద్రజాలికుడిగా, హిప్నాటిస్టుగా, రచయితగా, ప్రసంగకర్తగా, పత్రికా వ్యాసకర్తగా, ఆయన విస్తరణ అర్థం చేసుకోవడానికే సమయం కావాలి. పట్టాభిరామ్ జీవిత భాగస్వామి జయ, తన భర్తతో కలిసి వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కుమారుడు ప్రశాంత్ తన తండ్రి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాల్లో ఉన్నాడు. హైదరాబాద్‌లో గుండెపోటుతో బి.వి. పట్టాభిరామ్ మృతి చెందారు. ఆయన మరణం సైకాలజీ, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరని లోటుగా నిలిచింది. అయినా ఆయన ప్రవేశపెట్టిన భావాల విత్తనాలు మనసుల్లో మొలకెత్తుతూనే ఉన్నాయి. బి.వి. పట్టాభిరామ్ పేరు మానవ మానసిక వికాస చరిత్రలో చిరస్థాయిగా నిలవనిది. మన జీవితాల్లో ఒత్తిడి, అనిశ్చితి, గందరగోళం మధ్య ఆలోచనలే ఆయుధాలు అన్న ఆయన పాఠం జీవన మార్గదర్శకంగా నిలుస్తుంది. తన వ్యక్తిత్వంలో జ్ఞానాన్ని, హాస్యాన్ని, శాంతాన్ని మేళవించిన ఈ మేధావి పేరు, పుస్తకాలు, ప్రసంగాలు – తరతరాల పాఠశాలలపై తన ప్రభావాన్ని కొనసాగిస్తూనే ఉంటాయి.

# పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్ పూర్తి చేయాలి...

**9-12 తరగతుల విధానంపై అధ్యయనం చేయండి...**

**కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సాధించాలి...**

**యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రగతిపై నివేదిక సమర్పించాలి..**

**౦-విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని... ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

**తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ**

**నదీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు**

**౦-రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్ :- ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ (తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ)ని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ (%ు+ూణహీూ%) ను పునర్వ్యవస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటర్ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు.

బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ "వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి.సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలి.రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరివాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం.

నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చ్చే్తరనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తాం."భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుక్కున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజముల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో 60కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం

**– ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**ప్రజా సమస్యలను వెంటనే.పరిష్కరిస్తున్నాం ,- కమిషనర్ ఎన్.మౌర్య**



ఏడాది కాలంలో నగరంలో 60 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 33, 9 వ డివిజన్ ల పరిధిలోని అబ్బన్న కాలనీలో మారుతీనగర్ పరిధిలో 19.25 లక్షలతో నూతనంగా నిర్మించిన యూజిడి లైన్, సిసి డ్రైన్, సిసి రోడ్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పోరేటర్లు దూది కుమారి, నరసింహాచ్చారి, నరేంద్ర, సికే రేవతి, శైలజ, వరికుంట్ల నారాయణలు బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంగా నగరపాలక సంస్థలో పారదర్శకంగా పాలన అందిస్తున్నామని అన్నారు. గతంలో కార్పోరేషన్ పై 150కోట్ల అప్పుల భారం మోపగా, ప్రాధాన్యత క్రమంలో 75కోట్లు చెల్లించినట్లు ఆయన చెప్పారు. నగర అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి 60కోట్లతో వివిధ రకాల పనులు చేపట్టి కొన్ని పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన పనులు కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని డ్రైయిన్ లలో షిల్ట్ తీసి నీరు నిల్వకుండా చూస్తామని ఆయన తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఎక్కువుగా ప్రజల నుంచి వస్తున్నాయని చెప్పారు. నగరంలోని మురుగునీరు తూకివాకం వెళ్ళే అవుట్ పాల్ ఏరియా రేణిగుంట ప్రాంతంలో రోడ్డు మధ్యలో కుంగిపోయిందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరించాలని కోరామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చి సుమారు 20 కోట్లతో డెమాన్స్ట్రేషన్ ప్రాజెక్ట్ గా పరిష్కరించేందుకు ఆమోదం తెలిపింది అన్నారు. డ్రైనేజీ కాలువలు, డ్రైన్స్, సిసి రోడ్లు, వీధి లైట్ల సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



03 జూలై 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:29

## సామాన్య ప్రజలకు సేవలు అందించడం ఒక సామాజిక బాధ్యత

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు ఏడాదిలో కనీసం ఒక నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు సేవలు అందించే ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివిజ్ఞప్తి చేశారు. ఒక సామాజిక బాధ్యతగా సామాన్య ప్రజలకు సేవలు అందించడం వల్ల వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తుందని అన్నారు.

హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఏఐజీ నెలకొల్పిన నూతన ఆసుపత్రిని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్పొరేట్ రంగంలో ఉన్న వైద్యులు ప్రభుత్వ సేవలు అందించాలంటే అనుసంధానం చేయడానికి వీలుగా ఇప్పటివరకు సరైన వేదిక లేదని, అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్టు చెప్పారు.

"అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఎప్పుడైనా ఇక్కడికి వచ్చినప్పుడు వారు సేవలు అందించాలంటే అందుకు తగిన ప్లాట్‌ఫామ్ ఏదీ లేదు. వారిక్కడ ఉన్న సమయంలో వారి సేవలు అందించాలనుకుంటే అందుకు అనుగుణంగా ఒక వేదిక ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం.

ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ప్రాణాలు పోతాయన్న అభిప్రాయం నుంచి దూరం చేయాలన్న ఆలోచనతో కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ రంగంలో వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగానే వందేళ్ల ఉస్మానియా ఆసుపత్రికి 30 ఎకరాల స్థలం కేటాయించి 3 వేల కోట్లతో కొత్త ఆసుపత్రి నిర్మిస్తున్నాం.

నిమ్స్‌లో మరో 2 వేల పడకల విభాగం ప్రారంభించబోతున్నాం. అలాగే వరంగల్,



అల్వాల్, ఎల్బీ నగర్, సనత్‌నగర్ తదితర ప్రాంతాల్లో కార్పొరేట్‌కు దీటుగా రాష్ట్రంలో 7 వేల పడకలతో ఆసుపత్రులను వచ్చే డిసెంబర్ 9 నాటికి అందుబాటులోకి తేవాలని నిర్ధేశించాం.

పెరిగిన వైద్య ఖర్చులను దృష్టిలో పెట్టుకుని అధికారం చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 2 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాం. దాంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇప్పటివరకు 14 వందల కోట్లు ఖర్చు చేశాం. నిరుపేదలకు వీలైనంత వరకు విద్య, వైద్యం అందించాలన్న ఆలోచనతో ఆ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. బడ్జెట్‌లో వైద్య రంగానికి 11,500 కోట్లు, విద్యకు 21 వేల కోట్లు కేటాయించాం.

రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్పించడమే కాకుండా వారందరి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలన్నది మా లక్ష్యం. వారందరికీ వారివారి హెల్త్ ప్రొఫైల్స్‌తో ఒక యూనిక్ ఐడీ నంబర్‌తో కార్డులను జారీ చేయాలి. మహిళలు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారు. అందుకే నివారణ చర్యల్లో భాగంగా హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయాలన్న ఆలోచన చేశాం.

రాబోయే వంద సంవత్సరాలు లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌లో ఒక చాప్టర్ ఆరోగ్య రంగం. అందుకోసం డాక్టర్ నాగేశ్వర రెడ్డి గారి భాగస్వామ్యం కావాలి. క్యాన్సర్ చికిత్సకు సంబంధించి ఇటీవలే ప్రఖ్యాత ఆంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుగా నియమించింది.

హైదరాబాద్ నగర ప్రజలకు రెండో అతిపెద్ద ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చినందుకు డాక్టర్ నాగేశ్వరరెడ్డి గారికి అభినందనలు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 65 దేశాల నుంచి చికిత్స కోసం ఏఐజీ ఆసుపత్రికి వస్తున్నారంటే అది రాష్ట్రానికి గర్వకారణం. ఏఐజీ ఆసుపత్రి రూపొందించిన జననీ మిత్ర యాప్ వినియోగానికి సంబంధించి అధికారులను పంపించి అధ్యయనం చేయమని చెబుతాం.

ప్రస్తుతం నర్సింగ్ ప్రొఫెషన్ కు జపాన్ దేశంలో మంచి డిమాండ్ ఉంది. అందుకే మన వాళ్లకు జపనీస్ ల్యాంగ్వేజ్ నేర్పించాలని నిర్ణయించాం. భారత్ వెనుకబడిన దేశం అన్న అభిప్రాయం నుంచి బయకు తీసుకురావాలి. ప్రపంచంలోనే అనేక విషయాల్లో ఎన్నో విజయాలు సాధించిన చరిత్ర మనకున్నది" అని ముఖ్యమంత్రి వివరించారు.

# ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే సభను విజయవంతం చేయండి

**పార్టీ నేతలకు డిప్యూటీ సీఎం పిలుపు**

**గ్రామస్థాయి నేతలతో నేరుగా ఏఐసిసి అధ్యక్షుడి సమావేశం**

**దేశంలోనే మొదటిసారి తెలంగాణ తో శ్రీకారం**



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** ఈనెల 4న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని గ్రామ శాఖ అధ్యక్షుడు మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. ఈనెల 4న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పర్యటన నేపథ్యంలో బుధవారం ఆయన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి లతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి మీడియాతో మాట్లాడారు.

గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా సమావేశం కావడం దేశంలోనే ఇది మొదటిసారి అని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ రాష్ట్రం అనంతరం దేశవ్యాప్తంగా ఈ తరహా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వివరించారు. నాలుగో తారీఖు సాయంత్రం మూడు గంటలకల్లా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఒకరికి మరొకరు సమాచారం చేర వేసుకొని సమన్వయంతో సభకు విచ్చేసి విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. గ్రామ శాఖ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు మాట్లాడే కార్యక్రమానికి మొదటి అవకాశం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినందుకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో నేరుగా కలిసి మాట్లాడే అవకాశం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** ఎల్బీ స్టేడియంలో తెలంగాణా గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షులు రోహిణ్ రెడ్డి, తదితరులు

## ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి అమలుకు కలెక్టర్లే మార్గదర్శకులు

వార్తా 8 లో



# అధికారం ఉన్నా లేకపోయిన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది - మంత్రి శ్రీహరి



హైదరాబాద్, జులై అధికారం ఉన్నా లేకపోయిన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని రాష్ట్ర మత్స్య, స్పోర్ట్స్ శాఖ శ్రీహరి అన్నారు. ఆయన బుధవారం గాంధీ భవన్ లో మీడియా తో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదోడి ఆకలి చూడటం.. బడుగు బలహీనవర్గాలు అవసరాలు తీర్చడమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతి బుధవారం మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రజా వినతులు స్వీకరించి ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని దాదాపు 90 వరకు ప్రజా వినతులు రావడం జరిగింది.ఎక్కువ శాతం ధరణి బాధితులు ఉండటం గమనార్హమని అన్నారు. పార్టీ నిర్ణయం మేరకు నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యల కోసం పరిష్కారం కోసం కృషి చేయడం జరిగుతుందని ఓ పేదవాడు నేరుగా మంత్రిని కలిసి సమస్య విన్నవించడం కాంగ్రెస్ ప్రభుత్వంలో చూస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. బనకచర్ల విషయంలో హరీష్ రావు కొంత తడబడినట్లు స్పష్టంగా అర్థమవుతోందని, చేపల పులుసు తిని రాయల సీమ రత్నాల సీమగా మారుస్తామని 1000 టీఎంసీల నీరు వృథాగా పట్టుకుపోయారు బనకచర్ల మీద ఎక్కడైనా మాట్లాడానికి రెడీ వచ్చే వారం కృష్ణ నది జలాల మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో బీసీల పట్ల బీజేపీ వైఖరి మరోసారి తేటతెల్లమైంది

గతంలో బండి సంజయ్ తొలగించి కిషన్ రెడ్డికి పదవి కట్టబెట్టారు కుల గణన సర్వే జరిగాక కూడా బీసీల పట్ల బీజేపీ పక్షపాత వైఖరి చూపింది. బిఆర్ యస్ పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ లేదా అధ్యక్ష పదవి ఇస్తే సంతోషమని కవితకు సూచిస్తున్న అన్నారు. కవిత రైల్ రోకో కార్యక్రమం చేపట్టే ముందు పార్టీలో బీసీ కి కీలక పదవి గురించి ఆలోచించాలి అన్నారు రాహుల్ గాంధీ మాటకు కట్టుబడి ఎవరి వాట వారికే నినాదం పేరుతో పారదర్శకంగా కుల సర్వే నిర్వహించడం జరిగిందని శ్రీహరి అన్నారు.

# జగన్ పాదయాత్ర 2.0



విజయవాడ, జూలై 2, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఏడాది పూర్తయింది. టీడీపీ-జనసేన-బీజేపీ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చంద్రబాబునాయుడు సీఎం అయ్యారు. జనసే అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న వైసీపీ ఈ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమైంది. ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ క్రమంలో కూటమి సర్కార్ ఏడాది పాలన తర్వాత వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోసారి జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. యువనేతల సమావేశంలో తన నిర్ణయం ప్రకటించారు.జగన్ 2017-19 మధ్య చేసిన 'ప్రజా సంకల్పయాత్ర' ఆయనకు రాజకీయంగా గణనీయమైన విజయాన్ని అందించింది. ప్రజల మధ్య ఉండడం, వారి సమస్యలను ఆలకించడం ద్వారా ఆయన వైసీపీని అధికారంలోకి తీసుకొచ్చారు. రాబోయే ఎన్నికల ముందు కూడా అదే ఆయుధం ఎక్కుపెట్టాలని జగన్ భావిస్తున్నారు. ఇది జగన్ 'మాస్ కనెక్ట్' వ్యూహాన్ని సూచిస్తుంది. ఈ పాదయాత్ర ద్వారా, ప్రజలతో భావోద్వేగ సంబంధాన్ని బలోపేతం చేయడంతోపాటు, ప్రతిపక్ష హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేయాలని జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారు.జగన్ తన ప్రకటనలో సోషల్ మీడియా శక్తిని గుర్తించారు, దాన్ని 'ఫోన్ ఆయుధం'గా పేర్కొన్నారు. ఈ రోజుల్లో సోషల్ మీడియా రాజకీయ ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోంది. వైసీపీ సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేయాలని, అన్యాయాలను తక్షణం సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని జగన్ సూచించడం, ఆధునిక రాజకీయ వ్యూహంలో డిజిటల్ వేదికల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ వ్యూహం ద్వారా యువ ఓటర్లను, సోషల్ మీడియా యాక్టివిస్టులను ఆకర్షించి, పార్టీ సందేశాన్ని వేగంగా, విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని జగన్ భావిస్తున్నారు.జగన్ యువ నేతలతో సమావేశంలో ఈ ప్రకటన చేయడం కేవలం పాదయాత్ర గురించి మాత్రమే కాదు, పార్టీ భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేయడంలో కూడా భాగమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. యువ నేతలను ఉత్సాహపరచడం, వారిని సోషల్ మీడియా యాక్టివిస్టులుగా మార్చడం ద్వారా, జగన్ రాజకీయంగా చురుకైన, డిజిటల్ యుగానికి అనుగుణమైన నాయకత్వాన్ని తయారు చేస్తున్నారు. ఈ వ్యూహం ద్వారా యువతలో వైసీపీ ఆకర్షణను పెంచడంతోపాటు, ఎన్నికల్లో కీలక ఓటరు వర్గాన్ని లక్ష్యం వ్యూహంగా పేర్కొంటున్నారు.

# ఫ్రీ బస్సు కోసం పక్కా ప్లాన్

విజయవాడ, జూలై 1,ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించనున్నారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలన్నారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని? ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి" అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది.ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు.ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు.

మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

# ఏం జరుగుతోంది... అన్నంలో బొద్దింకలా...

విశాఖపట్టణం, జూలై 2, మనం భోజనం చేస్తుంటే అనుకోకుండా ఏదైనా రాయో.. ఇంకోటో వస్తే చాలా ఇబ్బంది పడతాం. ఆ సమయంలో కష్టమైనా సరే భోజనాన్ని పక్కన పెడతాం . ఎందుకంటే ఒక మనిషికి భోజనం అత్యంత ముఖ్యమైనది. ఎన్ని కష్టాలు పడినా సరే సంతృప్తిగా భోజనం చేయడానికే.. అలాంటి భోజనంలో ఏదైనా క్రిమి కనిపిస్తే.. కీటకం లాంటిది చనిపోయినట్టు అనిపిస్తే ఇంకేమైనా ఉందా.. ఇలాంటి అనుభవం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి అనితకు ఎదురయింది..బీసీ హాస్టల్ ను సందర్శించడానికి ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి మంగళవారం వెళ్లారు. అక్కడ వసతి పొందుతున్న బాలికలతో మాట్లాడారు. వారికి ప్రభుత్వం తరఫున లభిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడి బాలికలతో కాసేపు మాట్లాడారు. ఈలోపు మధ్యాహ్నం భోజనం సమయం కావడంతో.. ఆమె అక్కడ పిల్లలతో కలిసి కూర్చున్నారు. విద్యార్థులతో మాదిరిగానే భోజనం చేయడానికి ఆమె రెడీ అయ్యారు. ఈ లోగానే అక్కడి హాస్టల్ నిర్వాహకులు భోజనం పెట్టారు. భోజనం తినడానికి అనిత రెడీ అవుతుండగా ఆమె ప్లేట్లో బొద్దిగా కనిపించింది. దీంతో వెంటనే ఆమె సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయకుండానే.. తన చేతికి దొరికిన బొద్దింకను చూపిస్తూ.. నేను తింటున్న ప్లేట్లోనే ఇలా బొద్దింక కనిపించింది.. ఇక విద్యార్థుల సంగతి ఏమిటని అనిత ప్రశ్నించారు.అనిత చేతికి బొద్దింక దొరికిన వీడియోను వైసీపీ అనుకూల సోషల్ మీడియా హ్యాండిల్స్ విపరీతంగా ట్రోల్ చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హాస్టళ్ల నిర్వహణ అధ్వానంగా మారిందని.. విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడవక ముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో విఫలమైందని విమర్శించడం మొదలుపెట్టాయి.. ఇక దీనికి కూటమి నాయకులు కూడా సరిగానే స్పందిస్తున్నారు. "బొద్దింక ఉందని మంత్రి అక్కడి నుంచి వెంటనే లేచి రాలేదు. అక్కడి నిర్వాహకులతో మాట్లాడి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మీ పరిపాలన కాలంలో ఏనాడైనా ఇలా హాస్టళ్లను సందర్శించారా? విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారా? తప్పు జరిగిందని మంత్రి చెప్పారు. దాని పరిష్కారానికి చర్యలు కూడా తీసుకుంటామని అన్నారు. ఈ మాత్రం సోయి మీ ప్రభుత్వంలో ఉందా అంటూ" కూటమి నాయకులు కౌంటర్ ఇస్తున్నారు.పాయకరావుపేట బీసీ బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో లేకపోవడం, భోజనం మెనూ సరిగా అమలు జరగకపోవడంపై సమగ్ర విచారణ చేసి రెండ్రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించాను. విద్యార్థులతో కలిసి భోజనం చేసి.. హాస్టల్ లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం?

ఇక ఈ ఘటన తర్వాత రాష్ట్రంలో ఉన్న అన్ని వసతి గృహాలపై దృష్టి సారించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని.. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. బొద్దింక ఘటనను ప్రభుత్వం సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీనిపై వివరణ ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. హోమ్ మంత్రి ఆకస్మికంగా వసతి గృహాన్ని సందర్శించడం వల్ల ఈ లోపాలు మొత్తం బయటికి కనిపించాయని.. రాష్ట్రంలో ఉన్న వసతి గృహాల్లో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని విద్యార్థి సంఘం నాయకులు చెబుతున్నారు.

# రైతుల్లో నిరాశ... నిస్పృహ..

ఏలూరు, రాజమండ్రి, జూలై 12, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా, రైతులకు ఇచ్చిన హామీలు ఇంకా కాగితాల్లోనే మిగిలిపోవడంతో ఆంధ్రప్రదేశ్లో రైతాంగం తీవ్ర నిరాశ, నిట్టూర్పులతో అలమటిస్తోంది! వ్యవసాయ రంగంపై నిర్లక్ష్యాన్ని బట్టి చంద్రబాబు మునుపటి వైఖరి మారలేదనే స్పష్టమౌతోంది. కూటమిలో తెలుగుదేశంతో పాటు జనసేన, బీజేపీలు చేరి ఇచ్చిన ఎన్నికల ఉమ్మడి హామీల అమలుకూ రైతాంగం నోచుకోవడం లేదు. హామీల మేరకైనా వ్యవసాయ సమస్యల్ని తీర్చి చరిత్ర గతిని మారుస్తారా? ఇదే నిర్లక్ష్యం కొనసాగించి చరిత్రహీనులుగా మిగులుతారా? అని ఏపీ రైతాంగం ప్రశ్నిస్తోంది.సూపర్ సిక్స్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు గొప్పగా చెప్పిన హామీలు రైతులకు గుర్తున్నాయి. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20,000 పెట్టుబడి సాయం ఇస్తామని "అన్నదాత సుఖీభవ" పథకాన్ని కూటమి పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాయి. కానీ, ఏడాది గడిచినా ఈ హామీ నెరవేరలేదు. రైతుల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదు. ఏడాదిలో 143 హామీలు నెరవేర్చామని కూటమి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు, కానీ రైతులకు సంబంధించిన హామీలు ఎన్ని నెరవేరాయి? అనే ప్రశ్నకు సమాధానం.. సున్నా! "మీరు ఇచ్చిన మాట ప్రకారం రూ.20,000 ఎప్పుడు ఇస్తారు?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి గ్రామంలో రైతులు ఈ హామీని గుర్తు చేస్తూ, తమ ఖాతాల్లో డబ్బు జమ చేయాలని కోరుతున్నారుకేవలం ధాన్యం సేకరణ విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం పట్ల రైతులు సంతృప్తిగా ఉన్నారు. పీపుల్స్ పల్స్ సర్వేలో రైతులు చెప్పినట్లు, ధాన్యం సేకరణ తర్వాత నగదు చెల్లింపులు వెంటనే జరుగుతున్నాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం 55,57,525 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. 8,50,342 మంది రైతులకు రూ.13,584 కోట్ల చెల్లింపులతో పాటు, గత ప్రభుత్వం బకాయి పడిన రూ.1674 కోట్లు కూడా చెల్లించింది. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఫిర్యాదూ లేదు. కానీ, రైతుల సమస్యలు కేవలం ధాన్యం సేకరణతోనే ముగిసిపోతాయా అనే ప్రశ్న సర్వత్రా వినిపిస్తోంది. పెట్టుబడి సాయం, గిట్టుబాటు ధర, నీటి సౌకర్యం, ఉచిత బీమా, అన్నదాత సుఖీభవ ఎప్పుడని వారడుగుతున్నారు.'సూపర్ సిక్స్' పేరిట రైతులకు ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, పాడి రైతులకు రూ.2 లక్షల సబ్సిడీతో షెడ్డుల నిర్మాణం వంటివి చేస్తామని కూటమి పార్టీలు ఎన్నికల్లో ప్రకటించాయి. ఇప్పుడు అవి అమలవుతున్నాయని రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ చెప్పలేదు. 60 లక్షలకు పైగా ఉన్న పాడి రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా కూటమి నెరవేర్చలేదు. "మాకు షెడ్డులు ఎక్కడ? డ్రిప్ పరికరాలు ఎక్కడ?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. కాగితాలకే తప్ప ఇవేవీ గ్రామాలకు చేరలేదని స్పష్టమవుతోంది.అటు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి కూడా రైతుల కంటే కంప్యూటర్లు, కంపెనీలే ముఖ్యమని అధిక శాతం రైతులు అభిప్రాయపడ్డారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు కౌలు రైతుల సమస్యలపై గళమెత్తారు. కానీ, అధికారంలోకి వచ్చాక కౌలు రైతుల గురించి మాట్లాడటం మానేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "పవన్ కళ్యాణ్ సినిమాల గురించి, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారు, కానీ రైతుల గురించి ఒక్క మాటా లేదు!" అని ఆకువీడులో ఓ రైతు అన్నాడు. "కౌలు రైతుల కోసం పవన్ ఏం చేశాడు?" అని సత్తెనపల్లిలో జనసేన సానుభూతిపరుడైన శ్రీనివాస్ అనే రైతు ప్రశ్నించాడు.కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ అప్పుడప్పుడూ రైతుల సమస్యలపై మాట్లాడినా, అవి అరణ్య రోదనలుగా మిగిలిపోతున్నాయి. ఉద్యమ తరహాలో కార్యక్రమాలు లేవు. " కమ్యూనిస్టు అనుబంధ రైతు సంఘాలు రైతు సమస్యలపై మాట్లాడుతున్నా... వారి బలం సరిపోవడం లేదు. వారు లేవనెత్తిన అంశాలు వినే నాథుడే లేరు!" అని కమ్యూనిస్టు రైతు సంఘ నాయకుడు జమలయ్య చెప్పారు.ఏడాది కాలంగా, ఖరీఫ్, రబీ సీజన్లలో కరువు, తుఫాన్లతో నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా చేతులు దులుపుకుంది. ఉచిత పంట బీమా పథకాన్ని కూడా ఎత్తివేయడంతో రైతులకు నష్టపరిహారం అందకుండా పోయింది. పెసర, శెనగ, మినుములు, కంది వంటి పంటలకు పెట్టిన పెట్టుబడి వెనక్కి రాక, రైతులు నష్టపోతున్నారు.ప్రభుత్వం పెసరకు రూ.8682, మినుములకు రూ.7400, ఎర్ర శెనగలకు రూ.5440 మద్దతు ధరలు ప్రకటించినా అవి రైతులకు అందడం లేదని పరిశీలనలో వెల్లడయ్యింది. వ్యాపారులు, దళారులు కనీసం రూ.1500 తక్కువకు కొంటున్నారని రైతులు ఆందోళనగా చెబుతున్నారు. కనీస మద్దతు ధర అమలు చేయించే వ్యవస్థే లేదు. ప్రభుత్వానికి ఇది పట్టడం లేదు.కౌలు రైతుల కోసం ఎన్నికల ముందు కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త కౌలు చట్టం తెస్తామని, గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పారు. కానీ, రాష్ట్రంలో 40 లక్షల మంది కౌలు రైతుల్లో లక్ష మందికి కూడా గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. ఈ గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పంట బీమా వారికి వర్తించడం లేదు. బ్యాంకుల్లో రుణాలు పొందడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. "కౌలు రైతుల సమస్యలు పట్టించుకునే నాయకుడు ఎవరూ లేరు!" అని సత్తెనపల్లిలో కాపు సామాజిక వర్గానికి చెందిన రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.రాయలసీమను విత్తన రాజధానిగా, హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని కూటమి హామీ ఇచ్చింది. కానీ, రైతుల భూములను సోలార్, గ్రీన్ ఎనర్జీ కంపెనీలకు అప్పగిస్తున్నారని ఈ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. కోత మామిడి కిలో రూ.5 కే అమ్మకాలు జరుగుతున్నాయి. మామిడి గుజ్జు పరిశ్రమలు రూ.12 హామీ ఇచ్చినా అమలు చేయడం లేదని నూజివీడులో కోటేశ్వరరావు అనే రైతు చెప్పారు.ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్కు రూ.1.50, ట్రాన్స్ఫార్మర్ ధర తగ్గింపు హామీలు కూడా నెరవేరలేదు. అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధర రూ.1,050 వరకు పలుకుతుంటే, కంపెనీలు రూ.500 కంటే తక్కువకు కొంటున్నాయని రవి అనే ఆక్వా రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాదిన పంజాబ్ రైతులు ఉద్యమించేవరకు ఇక్కడి ప్రభుత్వం పట్టించుకోదని వామపక్ష సానుభూతి పరుడైన ఈ రైతు చెప్పారు.

# చంద్రబాబు కొత్త ఒరవడి

రాజమండ్రి, జూలై 2, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. పాలనలో తనదైన ముద్ర వేసుకున్నారు. విజనరీ నాయకుడుగా, టెక్నాలజీ సీఎంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ప్రజలతో మమేకమవుతూ జనాదరణ పొందుతున్నారు. ఏడాది పాలనలో ప్రతీనెల ఒక జిల్లా లేదా ప్రాంతంలో పర్యటించి పింఛన్ల పంపిణీ కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో పరిపాలనపై ఎక్కువ దృష్టి పెట్టి, ప్రజా సంబంధాలను కొంతవరకు నిర్లక్ష్యం చేస్తారనే విమర్శలను ఎదుర్కొన్నారు. అయితే, 2024 జూన్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఈ విమర్శలను పటాపంచలు చేస్తూ, ప్రజలతో నేరుగా సంబంధం బలోపేతం చేసుకుంటున్నారు. ప్రతినెలా 1వ తేదీన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటూ, గత 12 నెలలుగా అత్యంత చురుకైన ప్రజా సంబంధాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన గ్రామీణ స్థాయిలో ప్రజల సమస్యలను స్వయంగా అర్థం చేసుకుంటూ, పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు.2024 జూలై 1 నుంచి ప్రారంభమైన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు స్వయంగా భాగస్వామ్యం కావడం ఒక విశేషం. ఈ కార్యక్రమం కేవలం పింఛన్‌ల పంపిణీకే పరిమితం కాకుండా, ప్రజలతో రోజంతా గడిపే అవకాశంగా మారింది. తాజాగా కోవూరు మల్కాపల్లి గ్రామంలో ఈ రోజు (జూలై 1, 2025) జరిగిన 12వ వరుస కార్యక్రమంలో, చంద్రబాబు పింఛన్ పంపిణీని పూర్తి చేసి, స్థానికులతో సంభాషించి వారి అభిప్రాయాలను, సమస్యలను తెలుసుకున్నారు. ఈ విధానం ద్వారా, ఆయన పాలనా వ్యవస్థలోని లోటుపాట్లను గుర్తించి, వాటిని సరిచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వంటి విపక్ష నాయకులు చంద్రబాబు వయస్సును సమస్యగా పేర్కొంటూ విమర్శలు చేసినప్పటికీ, చంద్రబాబు తన చురుకైన పనితీరుతో వాటిని తిప్పికొడుతున్నారు. 70 ఏళ్ల వయసులోనూ, ఆయన ప్రజల మధ్యకు వెళ్లి, వారితో నేరుగా మాట్లాడటం, సమస్యలను వినడం వంటి చర్యల ద్వారా తన శక్తిసామర్థ్యాలను నిరూపించుకుంటున్నారు. గతంలో జగన్ ప్రభుత్వంలో ఇటువంటి చురుకైన ప్రజా సంబంధాలు కనిపించలేదని, చంద్రబాబు ఈ విషయంలో ఒక ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పవచ్చు.ఈ నూతన విధానం కేవలం పింఛన్ పంపిణీకే పరిమితం కాకుండా, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను సేకరించే వేదికగా మారింది. ప్రతి నెలా గ్రామస్థాయిలో జరిగే ఈ కార్యక్రమాలు, పాలనా వ్యవస్థలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచుతున్నాయి. ఈ చర్యలు ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకాన్ని కలిగిస్తూ, చంద్రబాబు నాయకత్వంలో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి

# మాధవా... మార్పు కనిపించేనా

విశాఖపట్టణం, జూలై 2భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ను నాయకత్వం ఎంపిక చేసింది. అయితే ఎవరికి వారు మాధవ్ మావాడే అంటూ ఓన్ చేసుకనే ప్రయత్నం చేస్తున్నారు. సోషల్ మీడియాలో టీడీపీ సానుభూతి పరులు చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు మాధవ్ అని కథనాలు వండి వారుస్తుంటే, మరొకవైపు వైసీపీ కూడా చంద్రబాబు వ్యతిరేక వర్గంలో మాత్రమే కాకుండా, జగన్ కు అనుకూలంగా మాధవ్ ఉంటారని లెక్కలు వేస్తున్నారు. ఇంతకూ మాధవ్ ఎంపిక ఎలా జరిగిందన్న దానిపై అనేక మంది రాజకీయ ఔత్సాహికులు ఆరా తీస్తున్నారు. పార్టీ అధినాయకత్వం మాత్రం మాధవ్ అందరి వాడు అని చెప్పి అధ్యక్ష పదవికి ఎంపిక చేసినట్లు కనపడుతుంది... ఆంధ్రప్రదేశ్ బీజేపీలో రెండు వర్గాలు ఉన్న మాట ఎవరూ కాదనలేరు. ఒకటి చంద్రబాబు అనుకూల వర్గం కాగా, మరొకటి జగన్ కు పరోక్షంగా మద్దతిచ్చే వర్గం. ఈ రెండు వర్గాలను కలుపుకుని వెళ్లేలా మాధవ్ ను ఎంపిక చేశారంటారు. మాధవ్ ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న నేత కావడంతో పాటు పార్టీకి లాయల్ గా ఉండటం కూడా అదనపు బలం అవుతుందని పార్టీ నమ్మింది. రెండు వర్గాలను సమంగా చేరదీసి పార్టీని ముందుకు నడిపే వ్యక్తి కోసం నాయకత్వం ఎంపిక చేసిందంటున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పగ్గాలు అప్పగిస్తే వారు ఒకవైపు మొగ్గు చూపే అవకాశముందని భావించిన పార్టీ నాయకత్వం తెలివిగా మాధవ్ ను ముందు పెట్టి కథను నడిపించాలని డిసైడ్ అయింది. మాధవ్ ఎవరికి అనుకూలం కాదు. అలాగే ఎవరికీ వ్యతిరేకం కాదు. పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర నాయకత్వం ఆదేశాలను అమలు చేసేందుకు ఆయన ప్రయత్నిస్తారంటున్నారు. తొలి నుంచి మాధవ్ ఫ్యామిలీ చరిత్ర పరిశీలించినా ఐదు దశాబ్దాల నుంచి ఆ కుటుంబం బీజేపీలోనే ఉంది. పార్టీ గట్టు దాటి బయటకు అడుగు మోపే వ్యక్తి కాదు. అలాగే యువకుడు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు అందరినీ మెప్పించి, ఒప్పించి రాజకీయంగా పార్టీలో సమస్యలు తలెత్తినా ఢిల్లీ వైపు చూడకుండా చేయడంలో దిట్ట అని పార్టీ కేంద్ర నాయకత్వం నమ్మింది. అందుకే మాధవ్ ఎంపిక జరిగిందన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలిసింది. మరి మాధవ్ నాయకత్వంలో బీజేపీ ఏ విధంగా ముందుకు వెళుతున్నది చూడాల్సి ఉంది.

# బనకచర్లకు నో ఎందుకు...

ఏలూరు, జూలై 2 బనకచర్ల. ఇటీవల తరచూ వినిపిస్తున్న మాట ఇది.. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత బనకచర్ల ప్రాజెక్టు తెరపైకి వచ్చింది. సముద్రంలో కలిసే వృధా జలాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేయాలని చంద్రబాబు భావించారు. అది పోలవరం ప్రాజెక్టు ద్వారా బనకచర్లకు అనుసంధానించి.. రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే తెలంగాణ ప్రభుత్వంతో పాటు అక్కడ అన్ని రాజకీయ పక్షాలు ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టు నిర్మించకూడదని భావిస్తున్నాయి. అయితే ఇది సంక్లిష్టమైన సమస్యగా మారిన నేపథ్యంలో.. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం పర్యావరణ అనుమంతులను నిలిపివేసింది. ఒక విధంగా ఇది ఏపీలో కూటమి ప్రభుత్వానికి షాకింగ్ పరిణామమే. వృధా జలాలను వినియోగించుకునేందుకు.. గోదావరిలోనిరంతర నీటి ప్రవాహం ఉంటుంది. వర్షాకాలంలో అయితే భారీ స్థాయిలో వరద నీరు పోటెత్తుతుంది. ఆ సమయంలో వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తుంది. అయితే ఏటా వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి వరద జలాలను రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తరలించేందుకు వీలుగా బనకచర్ల ప్రాజెక్టును నిర్మించాలన్నది ఏపీ ప్రభుత్వ లక్ష్యం. ఏపీ ప్రభుత్వం చెబుతున్నట్టు ఏటా రెండు వేల టీఎంసీల నీరు సముద్రంలో వృధాగా కలిసిపోతుంది.

అందుకే వరదల సమయంలో 200 టీఎంసీలను మళ్లించాలని ఏపీ సర్కారు నిర్ణయించింది. అందుకే గోదావరి- బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చింది.రూ. 80,112 కోట్లతో ఈ ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకోసం జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు సైతం ఏపీ క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది.ఈ ప్రాజెక్టుతో రాయలసీమ సస్యశ్యామలంగా మారుతుంది అన్నది ప్రభుత్వ ఆలోచన. తాగునీటితోపాటు కొత్తగా మూడు లక్షల హెక్టార్ల ఆయకట్టుకు నీరు అందించడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. సాగర్ కుడి కాలువ, వెలిగొండ, గాలేరు, నగరి, కెసి కెనాల్, తెలుగు గంగా కింద 22 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలన్నది ఏపీ ప్రభుత్వం నిర్ణయం. మూడు దశల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలన్నది ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పోలవరం కుడి కాల్వ ద్వారా కృష్ణానదిలోకి.. అక్కడి నుంచి నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా కొత్తగా నిర్మించే బొల్లాపల్లి రిజర్వాయర్ లోకి నీటిని మళ్లించనున్నారు. అక్కడ నుంచి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్కు తరలించాలన్నది ఏపీ సర్కార్ ప్లాన్. అంటే మొదటి దశ కింద పోలవరం నుంచి కృష్ణా నదికి జలాల మళ్లింపు, సెకండ్ పేజ్ కింద గొల్లపల్లి వద్ద రిజర్వాయర్ నిర్మించి.. అక్కడ నుంచి తరలించాలని చూస్తోంది. ఫైనల్ ఫేస్ లో భాగంగా బొల్లపల్లి నుంచి బనకచర్ల రెగ్యులేటర్ కు నీళ్లు తరలించాలని చూస్తోంది.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి గాను 48 వేల ఎకరాల భూమిని సమీకరించాల్సి ఉంది. రెండు టన్నెళ్లు, 9 చోట్ల పంప్ హౌస్ ల నిర్మాణం అవసరం. కొన్నిచోట్ల గ్రావిటీ కాలువల నిర్మాణం కూడా చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్టుకు తెలంగాణనుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇంకా తెలంగాణతో సరిహద్దు జలాల వివాదం తేలాల్సి ఉంది. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే.. ముందు ఆ నది యాజమాన్యం బోర్డు, సిడబ్ల్యూసి, జల్ శక్తి మంత్రి అధ్యక్షతన ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎఫెక్స్ కౌన్సిల్లో చర్చించి అనుమతి పొందాలి. అయితే ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘిస్తోందని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీనిపై కేంద్రానికి ఫిర్యాదు చేయడంతో.. పర్యావరణ అనుమతులు రాలేదని

బ్రేక్... మాత్రమే అంటున్న టీడీపీ

బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేకులు పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను కేంద్రం తిరస్కరించింది. బనకచర్లకు అనుమతి ఇవ్వలేమని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. బనకచర్లకు పర్యావరణ అనుమతులు తిరస్కరించిన కేంద్రం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సర్కార్ పంపిన ప్రతిపాదనలను వెనక్కు తిప్పి పంపింది. అయితే ఇది తాత్కాలిక బ్రేకులా? లేక శాశ్వతంగా అనుమతులు ఇవ్వరా? అన్నది తేలాల్సి ఉంది. కానీ రాజకీయ ప్రయోజనాల దృష్ట్యానే బనకచర్లకు అనుమతులు ఇవ్వకోవడానికి ప్రధాన కారణంగా తెలుస్తుంది. అందుకే ఏపీ ప్రభుత్వానికి చెందిన నేతలు మాత్రం ఇది తాత్కాలిక బ్రేకులేనని, ఖచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెబుతున్నారు.బనకచర్ల ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీనిని గేమ్ ఛేంజర్ గా చంద్రబాబు అభివర్ణించారు. గోదావరిలో వృధాగా తరలిపోయే నీటిని పోలవరం ప్రాజెక్టు ద్వారా కాల్వల ద్వారా రాయలసీమతో పాటు కోస్తాంధ్రలోని అన్ని జిల్లాలకు మళ్లించాలన్నది చంద్రబాబు ఆలోచన. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుందని చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్నారు. పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టు కోసం ఎనభైవేల కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేశార. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బీజేపీ, టీడీపీ కలసి ఉండటంతో సులువుగా అనుమతులు సాధించవచ్చని భావించి ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ ను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. అయితే బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణలో రాజకీయంగా అగ్గి రాజుకుంది. తమకు న్యాయంగా దక్కాల్సిన గోదావరి నీటిని అక్రమంగా ఏపీ ప్రభుత్వం తరలించుకుపోతుందని తెలంగాణలోని అన్ని పార్టీలు ఆందోళనకు దిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలసి వచ్చారు. మరొకవైపు తెలంగాణ బీజేపీ నేతలు కూడా పార్టీ నాయకత్వంపై వత్తిడి తెచ్చారు. బనకచర్లకు అనుమతులు మంజూరు చేస్తే ఆ ప్రభావం తెలంగాణ రాజకీయాల్లో పడే అవకాశముందని పార్టీ పెద్దలకు నచ్చచెప్పడంలో సక్సెస్ అయ్యారు. అందుకే పర్యావరణ అనుమతులు ఇవ్వలేమంటూ కేంద్ర, అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ పరిధిలోని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. .. తెలంగాణ నుంచి అనేక అభ్యంతరాలు ప్రాజెక్టుపై వ్యక్తమయ్యాయి. నీటి కేటాయింపులకు విరుద్ధమంటూ ఢిల్లీ స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ గళమెత్తారు. వరద జలాలపై సమగ్ర అధ్యయనం చేయాలంటూ డిమాండ్ చేశారు. అందుకే ముందుగా అంతరాష్ట్ర అనుమతులు ప్రాజెక్టుకు పొందాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ స్పష్టం చేసింది. దీంతో పాటు ఇప్పుడున్న పరిస్థితుల్లో నిధుల కేటాయింపు కూడా కష్టసాధ్యమవుతుందని భావించిన కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు పూర్తయి తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే దీనిపై పునరాలోచించే వీలుందని హస్తిన వర్గాలు చెబుతున్నాయి. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతిస్తే తెలంగాణలో రాజకీయంగా ఎదురుదెబ్బ తగులుతుందని భావించి బ్రేకులు వేసిందన్నది వాస్తవం.

# రౌడీ షీటర్ హత్య

విశాఖ. కత్తితో బెదిరించబోయిన రౌడీ షీటర్ హత్యకు గురయ్యాడు. వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో రౌడీ షీటర్ గా నమోదయిన నాగమణి ఎల్లాజీ (35) ఈ మధ్యకాలంలోనే సెంటర్ జైలు నుంచి విడుదలయ్యాడు.

కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జ్ఞానాపురం, హిందూ స్మశాన వాటికలో పనిచేస్తున్న వాళ్ల దగ్గర కత్తి చూపించి బెదిరించి డబ్బులు డిమాండ్ చేసాడు. అక్కడ పని చేస్తున్న మూర్తి అనే వ్యక్తి గడ్డపారతో కొట్టగా నాగమణి ఎల్లాజీ అక్కడికక్కడే మృతి చెందాడు. ,

# కనీసం ముగ్గురు పిల్లలను కనండి

న్యూయార్క్, జూలై 2, (న్యూస్ పల్స్) ఎక్స్ వేదికగా ఓ వినియోగదారు చేసిన పోస్టుకు మస్క్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫార్చ్యూన్ నివేదికను ప్రస్తావిస్తూ.. జనాభా స్థిరంగా కొనసాగాలంటే ఒక మహిళకు సగటున 2.1 మంది పిల్లలు సరిపోరని, ఆ సంఖ్య 2.7గా ఉండాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారని ఆ పోస్టులో పేర్కొన్నారు.

ప్రస్తుతం అమెరికాలో ఈ రేటు 1.66గా ఉండగా, ఇటలీలో 1.29, జపాన్‌లో 1.3గా ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. పిల్లలు లేనివారు, లింగ అసమతుల్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ కొత్త సంఖ్యను నిర్ధారించినట్లు తెలిపారు. ఈ పోస్టును రీపోస్ట్ చేసిన మస్క్ "పిల్లలు లేనివారు లేదా ఒక్కరే బిడ్డ ఉన్నవారి లోటును భర్తీ చేయాలంటే, పిల్లలు ఉన్నవారు కచ్చితంగా ముగ్గురిని కనాలి. లేకపోతే జనాభా కుప్పకూలిపోతుంది" అని వ్యాఖ్యానించారు. తన మాటలను ఇప్పుడు నమ్మకపోయినా, 20 ఏళ్లలో నిజం తెలుస్తుందని ఆయన హెచ్చరించారు. జననాల రేటు తగ్గడానికి, గతంలో నాగరికతలు అంతరించిపోవడానికి మధ్య బలమైన సంబంధం ఉందని మస్క్ ఎప్పటినుంచో వాదిస్తున్నారు. పురాతన రోమ్ పతనానికి తక్కువ జననాల రేటే ప్రధాన కారణమని, కానీ చాలా మంది చరిత్రకారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదని ఆయన గతంలో వ్యాఖ్యానించారు. మస్క్‌కు ప్రస్తుతం 14 మంది సంతానం ఉండటం గమనార్హం.

మస్క్ ఆందోళనలకు బలం చేకూరుస్తూ ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేట్లు గణనీయంగా తగ్గుతున్నాయని 'ది రియల్ ఫెర్టిలిటీ క్రైసిస్' పేరుతో విడుదలైన 2025 ప్రపంచ జనాభా నివేదికలో వెల్లడించింది. పిల్లల పెంపకం ఖర్చు విపరీతంగా పెరగడం, సరైన భాగస్వామిని ఎంచుకోవడంలో జాప్యం వంటి కారణాలతో చాలా మంది కోరుకున్నంత మంది పిల్లలను కనలేకపోతున్నారని పేర్కొంది. ఈ నివేదికలో భారత్‌కు సంబంధించిన ఆందోళనకరమైన విషయాలు కూడా ఉన్నాయి. భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) 1.9కి పడిపోయిందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే తక్కువని యూఎన్ఎఫ్‌పీఏ స్పష్టం చేసింది. "విద్యావకాశాలు మెరుగుపడటం, పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి రావడం వల్ల 1970లో 5గా ఉన్న సంతానోత్పత్తి రేటు ప్రస్తుతం 2కి తగ్గింది. ఇది గొప్ప ప్రగతే అయినప్పటికీ, తగ్గుతున్న రేటు భవిష్యత్తులో సవాళ్లను విసరనుందని యూఎన్ఎఫ్‌పీఏ ఇండియా ప్రతినిధి ఆండ్రియా ఎం వోజ్నార్ తెలిపారు

## గుడి దొంగలు అరెస్టు

రాచకొండ దేవాలయాలను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు ముఠా సభ్యులను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేసారు.

యాచారం, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవాలయాల్లో చోరీలకు పాడుతున్న నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించానని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడాఇవచారు.

కర్నూలు కి చెందిన శివానంద, ప్రకాశం జిల్లా కు షేక్ షరీఫ్ ఇద్దరు ప్రధాన నిందితులు .. వీరి ఇద్దరు గత ఆరు నెలల క్రితం హైద్రాబాద్ నగరానికి వచ్చి, వనస్థలిపురం లో లేబర్ అడ్డా వద్ద పరిచయాలు అయ్యారని తెలిపారు.. మద్యం, చెడు వ్యసనాలు అలవాటు పడి, ఈజీ డబ్బులకోసం అలవాటు పడి దొంగతనాలకు చేయాలని ఆలోచనలతో, నగర శివారు ప్రాంతంలో ఉన్న దేవాలయాలను ఎన్నిక చేసుకొనిసీసీటీవీ కెమెరా లేని దేవాలయాలను టార్గెట్ చేస్తున్నారు.. దేవాలయాల్లో ఉన్న పంచంలోహ విగ్రహాలు చోరీలు చేస్తూ, అలాగే ఉప్పల్ లో ఒక బైక్ ను చోరీ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు.

చోరీ చేసిన విగ్రహలు ఉప్పల్ కు చెందిన క్రాంతి కుమార్ అనే వ్యక్తి కి అమ్ముతున్నారు..

ప్రతి దేవాలయాల్లో కూడా ప్రతి ఒక్కరు సీసీటీవీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలి. మొత్తం 61 కేజీల 5 లక్షలు సొత్తు ను స్వాధీనం చేసుకొని నిందితుల పై 303(3), 305 ఃబొ సెక్షన్ కింద కేసు నమోదు చేసుకుని రిమాండ్ ముగ్గురు నిందితులను తరలించామని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు.

# ఆర్థిక గతిని మార్చేసిన జీఎస్టీ

వస్తు, సేవల పన్ను భారత దేశపు పన్ను సంస్కరణల చరిత్రలో ఒక విప్లవాత్మక మలుపు. ఎనిమిదేళ్ల తరువాత 2025లో జీఎస్టీ విధానం దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన పన్ను సంస్కరణల్లో ఒకటిగా నిలుస్తోందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించడం, పారదర్శకతను పెంచడం, వృద్ధిని పెంపొందించేందుకు విలువ ఆధారిత పన్నులు(వ్యాట్) స్థానంలో జీఎస్టీని ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అప్పటి నుంచి నేటి వరకు జీఎస్టీ సాధించిన కొన్ని విజయాల గురించి తెలుసుకుందాం. ఒకే దేశం, ఒకే పన్ను. జీఎస్టీ అమలు ద్వారా 17 వేర్వేరు పన్నులు, 13 సెస్‌లను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చారు. దాంతో గతంలో రాష్ట్రాల్లో ఉన్న పరోక్ష పన్నుల భారం తొలగిపోయింది. ఈ సమన్వయం ఒక ఉమ్మడి జాతీయ విధానాన్ని సృష్టించింది. లాజిస్టిక్స్ ఖర్చులను గణనీయంగా తగ్గించింది. రాష్ట్రాల మధ్య వాణిజ్యాన్ని సులభతరం చేసింది. ప్రతి సంవత్సరం జులై మొదటి తేదీన వస్తు సేవల పన్ను దినోత్సవంగా దేశంలో పాటిస్తున్నారు. ఇది కేవలం ఒక పన్ను విధానం ఆవిర్భావ దినోత్సవం మాత్రమే కాదు, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఓ సుస్థిర మార్గాన్ని ఏర్పరిచిన ఘట్టం. దేశవ్యాప్తంగా పన్నుల పరంగా అనేక మోడళ్ల మధ్య జరుగుతున్న గందరగోళానికి ముగింపు పలికిన మలుపు. వస్తు సేవల పన్ను అమలుకు దారితీసిన అవసరాలు ఎన్నో. కొంతకాలం క్రితమే మన దేశంలో విక్రయపు పన్ను, ఎక్సైజ్ సుంకం, సేవలపై పన్ను, రాష్ట్రాల మధ్య వ్యాపార లావాదేవీలపై వేర్వేరు పన్నులు, ప్రవేశపు పన్ను వంటి అనేక రకాల పన్నులు అమలులో ఉండేవి. రాష్ట్రానికి ఒక విధానం, మరో రాష్ట్రానికి మరో విధానంతో వ్యాపార రంగం సంక్లిష్టతలతో కొట్టుమిట్టాడేది. దేశ వ్యాప్తంగా సమగ్ర వ్యాపార వాతావరణం ఏర్పడలేకపోయింది. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా ఒకే విధమైన పన్ను విధానాన్ని రూపొందించారు. దీని ఫలితంగా దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలులోకి వచ్చింది. దీనివల్ల పన్నుల వ్యవస్థసరళతరం అయింది. వ్యాపారులు పన్నుల వివరాలు సమర్పించడంలో నూతన సాంకేతిక పద్ధతులను ఉపయోగించటం ప్రారంభించారు. ఈ పన్ను విధానం మూడు భాగాలుగా విభజించబడింది. తయారీదారునుండి తుది వినియోగదారుని వరకు ప్రతి దశలో విధించబడే పన్నును తక్షణమే ముందుగానే చెల్లించిన పన్నుతో సమన్వయం చేసుకునే అవకాశం కల్పించబడింది. దాని వల్ల ఒకే వస్తువుపై పన్ను మీద పన్ను విధించే పరిస్థితి లేకుండాపోయింది. ఈ విధానంలో కేంద్రానికి ఒక భాగం, రాష్ట్రానికి మరో భాగం లభించేలా పన్ను వసూలు జరుగుతుంది.అంతర్రాష్ట్ర వ్యాపార లావాదేవీలపై ప్రత్యేకంగా మరో విధానంలో వసూలు జరుగుతుంది. దీనివల్ల రాష్ట్రాల మధ్య వస్తువుల రవాణా సులభతరమైంది. వాణిజ్యానికి ఆటంకాలు తొలగిపోయాయి. ప్రస్తుతం ఈ పన్ను విధానం నాలుగు ప్రధాన శ్రేణులుగా విభజించ బడింది. అవసరమైన నిత్యావసర వస్తువులకు తక్కువ శాతం, విలాస వస్తువులకు ఎక్కువ శాతం విధించబడుతున్నాయి. దీనివల్ల సామాన్యులపై భారం తగ్గించబడి, విలాస వస్తువుల వినియోగంపై నియంత్రణ సాధించబడుతోంది. ఈ పన్ను విధానం ప్రారంభం తరువాత ప్రభుత్వ ఆదాయ వనరులు గణనీయంగా పెరిగాయి. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో పన్ను ద్వారా వచ్చిన ఆదాయం 22.08 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఉండటం గమనించదగినది.ఇది పాలనా సామర్థ్యాన్ని సూచించడమే కాదు, పన్ను చెల్లింపులో పారదర్శకతను, ప్రజల నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. అయితే, దీనిలో కొన్ని సవాళ్లు ఇప్పటికీ ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వ్యాపారులు ఈ పద్ధతిలో పూర్తిగా స్థిరపడలేకపోతున్నారు. పన్ను వేదికపై సాంకేతిక సమస్యలు, ఖాతాల సర్దుబాటు లోపాలు, ఎంటరైన పన్ను మొత్తాన్ని తిరిగి వాడుకునే అవకాశాలపై చిక్కులు, తరచూ మారే నిబంధనలు వీటన్నీ వ్యవస్థపై కొంత అస్పష్టత కలిగిస్తున్నాయి. వస్తు సేవల పన్ను దినోత్సవం అనేది ఈ విధానంపై ప్రజలలో అవగాహన పెంపు, ప్రయోజనాలపై చర్చలు, విధాన బలాలపై మద్దతు, లోపాలపై పరిష్కారాలకు మార్గదర్శనం చేసే సందర్భంగా పరిగణించాలి.కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్రాలు, పరిశ్రమల సంఘాలు, వాణిజ్య మండలాలు ఈ దినాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, వర్క్‌షాపులు నిర్వహించడం ప్రాశస్త్యం. ఈ విధానం ద్వారా దేశీయ పెట్టుబడులే కాకుండా, విదేశీ పెట్టుబడులకు కూడా అనుకూల వాతావరణం ఏర్పడింది. వ్యాపారానికి అనువైన విధానంగా దీన్ని అంతర్జాతీయంగా గుర్తిస్తున్నారు. మొత్తంగా ఇది కేవలం పన్ను విధానం కాదని, దేశఆర్థిక సమీకరణకు ఒక నూతన దిశనిచ్చిన మార్గదర్శకంగా నిలుస్తున్నది. పన్ను చెల్లింపు దారులు, వ్యాపారులు, పాలకులు, ప్రజలందరూ ఈ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చుకోవాలన్న సంకల్పంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పన్నుల వ్యవస్థను నడిపించేలా జీఎస్టీ కౌన్సిల్ ఇప్పటి వరకు 55కి పైగా సమావేశాలు నిర్వహించింది. ఉమ్మడి నిర్ణయాలు తీసుకోవడానికి ఈ వేదిక సహకారాన్ని పెంపొందించడమే కాకుండా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక అవసరాలను తీర్చేలా వీలు కల్పించింది.జీఎస్టీ పన్ను వ్యవస్థలో పెనుమార్పులు తీసుకువచ్చినప్పటికీ రేట్ల సరళీకరణ, కాంప్లయన్స్ లోపాలను పరిష్కరించడం, ఐటీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటి సవాళ్లు కొనసాగుతున్నాయి. అయినప్పటికీ, ఈ వ్యవస్థ మరింత సమర్థవంతమైన, ఏకీకృత, పారదర్శక పన్ను విధానానికి పునాది వేస్తుంది

# కర్ణాటక కాంగ్రెస్ లో మళ్లీ అలజడి

బెంగళూరు, జూలై 2, కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. విజయదశమి నాటికి అధికార కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పీఠంతోపాటు పిసిసి అధ్యక్ష స్థానం, మంత్రివర్గంలో మార్పులు చోటుచేసుకుంటాయని కొద్ది రోజులుగా కాంగ్రెస్ అసమ్మతి నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. అయితే అధికార మార్పిడి ఉండబోదని, సిద్ధరామయ్యే పూర్తికాలం పదవిలో కొనసాగుతారని ఆయన వర్గం నేతలు ధీమాగా ఉన్నారు. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానాన్ని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు వదిలి పెట్టాల్సిన పరిస్థితి వస్తే పిసిసి అధ్యక్ష పదవిని తనకు చిరకాలంగా మద్దతు ఇస్తూ వస్తున్న మంత్రి సతీశ్ జార్ఖిహ్పళికి కట్టబెట్టాలని సిద్ధరామయ్య పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు సమాచారం.మరోవైపు కర్ణాటకలో అధికార మార్పిడి గురించి సోమవారం విలేఖరులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ, అంతా పార్టీ అధిష్ఠానవర్గం చేతుల్లో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ విషయంపై ప్రతిపక్ష బిజెపి నేత తేజస్వి సూర్య స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలో అధిష్టానవర్గం అనేది దయ్యం లాంటిదని, అది ఎవరికీ కనిపించదు, వినిపించదని ఎద్దేవా చేశారు. పార్టీకి అధ్యక్షుడు అధిష్ఠానం కానప్పుడు మరెవరని కూడా ఆయన ఎదురుప్రశ్న వేశారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఎలాంటి లుకలుకలు లేవని, తాను, శివకుమార్‌లు కలిసి బాగానే పని చేస్తున్నామని చెప్పడానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారు. మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు నేతలు చేతులు పట్టుకుని పైకెత్తి తాము కలిసే ఉన్నామని చెప్పే ప్రయత్నం చేశారు.అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇరువురు నేతలు కలిసి ఉన్నట్లు పైకి కనిపించినా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతూనే ఉందనేది పార్టీ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటినుంచి కూడా ముఖ్యమంత్రి పీఠంపై వివాదం కొనసాగుతూనే ఉంది. సిఎం పదవికోసం సిద్ధరామయ్యతో పాటు శివకుమార్ కూడా గట్టిగానే ప్రయత్నించారు. ఇరువురూ చెరి రెండున్నరేళ్లు సిఎం పదవి చేపట్టేలా ఒప్పందం కుదిరినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై అటు పార్టీ అధిష్ఠానం కానీ, ఇటు సిద్ధరామయ్య, శివకుమార్‌లు కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రాష్ట్రంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తుండడంతో ఇప్పుడు మరోసారి నాయకత్వం మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి.

వాస్తవానికి ముడా స్కామ్, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటినుంచి సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకోవాలని అటు ప్రతిపక్ష బిజెపితో పాటుగా ఇటు కాంగ్రెస్‌లోని అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అంతేకాదు, సిద్ధరామయ్య తప్పుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోతుందని అప్పుడు 'సందట్లో సడేమియా'గా తాము అధికారంలోకి రావచ్చని కాషాయ నేతలు భావిస్తున్నారని, కాంగ్రెస్‌లో అసమ్మతి కుంపట్ల వెనుక ఆ పార్టీ హస్తముందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అధికారంలోకి రావడంకోసం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖాళీ ఖజానా పెద్ద అడ్డంకిగా మారడంతో సిద్ధరామయ్య సర్కార్‌పై ప్రజల్లో అసహనం మొదలైంది. దీనికి తోడు నిధులు లేకపోవడం, ఎక్కడికక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడంతో అధికార పార్టీ నేతల్లో సైతం అసంతృప్తి ఉంది. ఈ తరుణంలో మళ్లీ పార్టీలో అసమ్మతి గళం బలంగా వినిపించడం మొదలైంది.డిప్యూటీ సిఎం శివకుమార్ రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనకు సన్నిహితుడైన కాంగ్రెస్ ఎంఎల్ఎ ఇక్బాల్ హుస్సేన్ రెండు రోజుల క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లోగా కర్ణాటకలో నాయకత్వ మార్పు చేయాలని అధిష్ఠానం భావిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు చెమటోడ్చారో అందరికీ తెలుసునని కూడా ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. తాను దాపరికపు మాటలు చెప్పనని, వాస్తవాలే చెప్తున్నానని ఆయన చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి చేయిదాటేలా ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా భావించినట్లు కనిపిస్తోంది.కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇంచార్జి, పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలాను హుటాహుటిన బెంగళూరుకు పంపించింది. మూడు రోజులపాటు రాష్ట్రంలోనే ఉండనున్న ఆయన అసమ్మతి ఎంఎల్ఎలందరితో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటారని, ఆ తర్వాత అధిష్ఠానానికి ఆయన అందించే నివేదికపై సిద్ధరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి మొదటినుంచీ కలహాల కాపురంగానే ఉండడం గమనార్హం. పార్టీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన కర్ణాటకలో పరిస్థితితో కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా తల బొప్పి కడుతోంది.

# మూడు రోజులుగా నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి

ఖమ్మం సత్తుపల్లిలో మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి జేవిఆర్ ఓసి, కిష్టారం ఓసిలల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. జేవిఆర్ ఓసి లో 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, లక్ష 20 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులకు అంతరాయం కలిగింది. కిష్టారం ఓసిలో 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు నిలిచిపోయాయి. ఉపరితల గనులల్లో వరద నీరు చేరటంతో బొగ్గు గనుల బ్లాక్ లు చిత్తడి చిత్తడిగా మారటంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. గనుల్లో నిలిచిన వర్షపు నీరును కార్మికులు మోటర్ల సహాయంతో బయటకు తోడుతున్నారు.

# ఐదు దేశాల్లో మోడీ టూర్...



న్యూఢిల్లీ, జూలై 2, (న్యూస్ పల్స్) భారత ప్రధాని నరేంద్ర మోడీ నేటి నుంచి ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల సుదీర్ఘ పర్యటనకు బయలుదేరనున్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ చేస్తున్న అత్యంత సుదీర్ఘమైన విదేశీ పర్యటన ఇది. ఈ పర్యటనలో ఆయన ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలను సందర్శించనున్నారు. ముఖ్యంగా బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడం ఈ పర్యటనలోని ప్రధాన ఉద్దేశ్యం. గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, రక్షణ, శక్తి రంగాల్లో సహకారాన్ని పెంపొందించడంపై ప్రధాని మోడీ దృష్టి సారించనున్నారు. అలాగే, ప్రధానమంత్రి బ్రెజిల్‌లో జరిగే కీలకమైన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలోనూ పాల్గొంటారు.ప్రధాని మోడీ చివరి ఎనిమిది రోజుల పర్యటన జులై 2015లో ఆరు దేశాల పర్యటనకు వెళ్లారు. ఆ సమయంలో ప్రధాని మోడీ రష్యాతోపాటు ఐదు మధ్య ఆసియా దేశాలను సందర్శించారు. ఈ పర్యటన రక్షణ, అరుదైన భూమి ఖనిజాలు, ఉగ్రవాద నిరోధక చర్యలపై సహకారం వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని అధికారులు తెలిపారు.మోడీ పర్యటన ఘనాతో ప్రారంభమైంది. మూడు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే మొదటిసారి.ఘనా అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు. పశ్చిమ ఆఫ్రికా రాష్ట్రాల ఆర్థిక సంఘం, ఆఫ్రికన్ యూనియన్‌తో భారతదేశ సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ పర్యటన దోహదపడుతుంది.వ్యాక్సిన్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి మద్దతు ఇస్తారు.ఘనా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు.

పశ్చిమ ఆఫ్రికాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఘనా ఒకటి. ఘనా ఎగుమతులకు భారతదేశం అతిపెద్ద గమ్యస్థానం. ఘనా నుంచి భారతదేశం చేసే దిగుమతుల్లో బంగారం 70 శాతానికి పైగా ఉంది. జనవరిలో ఘనా అధ్యక్షుడిగా ఎన్నికైన జాన్ మహామా, 2015లో ఇండియా-ఆఫ్రికా ఫోరం సమ్మిట్ కోసం భారతదేశాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే.

జులై 3-4: ట్రినిడాడ్ అండ్ టొబాగో

ఘనా పర్యటన అనంతరం కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోకు మోడీ బయలుదేరుతారు.

1999 తర్వాత భారత ప్రధాని ఈ దేశంలో పర్యటించడం ఇదే ప్రథమం.

ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగలూ, ప్రధాన మంత్రి కమ్లా పెర్సాద్-బిస్సేసర్‌లతో మోడీ సమావేశమవుతారు.

ఈ దేశ పార్లమెంటు ఉమ్మడి సమావేశంలో ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు.

ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక, చారిత్రక సంబంధాలకు ఈ పర్యటన కొత్త ఊపునిస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఆరోగ్యం, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ రంగాల్లో సహకారంపై దృష్టి సారిస్తారు.

ఘనా నుంచి మోడీ జులై 3 నుంచి రెండు రోజుల పర్యటన కోసం ట్రినిడాడ్, టొబాగోకు వెళతారు. 1999 తర్వాత భారత ప్రధానమంత్రి ఆ దేశానికి చేయడం ఇదే మొదటిసారి.

జులై 4-5: అర్జెంటీనా

కరేబియన్ దేశం నుంచి నేరుగా దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాకు ప్రధాని వెళ్తారు.

అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీతో విస్తృత స్థాయి చర్చలు జరుపుతారు.

రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక శక్తి, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇండియా-అర్జెంటీనా భాగస్వామ్యాన్ని మరింత మెరుగుపరచడంపై దృష్టి పెడతారు.

ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది.

జులై 5-8: బ్రెజిల్

అర్జెంటీనా పర్యటన ముగిసిన తర్వాత, జూలై 5 నుంచి 8వ తేదీ వరకు బ్రెజిల్‌లో ప్రధాని మోడీ పర్యటిస్తారు.

రియో డి జనీరోలో జరిగే 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఇది ప్రధానిగా మోడీ నాలుగో బ్రెజిల్ పర్యటన.

సదస్సు సందర్భంగా పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది.

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై దృష్టి సారించి, ఉగ్రవాదంపై కఠిన వైఖరిని ఃఖీఎఅూ సదస్సులో వినిపించనున్నారు.

డిఫెన్స్, ట్రేడ్, టెక్నాలజీ, ఇంధన సహకారంపై చర్చలు జరుగుతాయి.

2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు భారత్ చేపట్టనున్న నేపథ్యంలో, ప్రస్తుత సదస్సు కీలకమైనది.

బ్రెజిల్‌లో బ్రిక్స్ నాయకుల శిఖరాగ్ర సమావేశం.. అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా ఆహ్వానం మేరకు మోడీ బ్రెజిల్ పర్యటనలో నాల్గవ, అతి ముఖ్యమైన దశలో భాగంగా పర్యటించనున్నారు. జులై 5 నుంచి 8 వరకు బ్రెజిల్‌లో జరిగే 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి మోడీ హాజరవుతారు. ఆ తర్వాత రాష్ట్ర పర్యటన చేస్తారు. ప్రధానమంత్రిగా మోడీ బ్రెజిల్‌కు ఇది నాల్గవ పర్యటన అవుతుంది. 17వ బ్రిక్స్ నాయకుల శిఖరాగ్ర సమావేశం రియో ??డి జనీరోలో జరుగుతుంది.

జులై 8-9: నమీబియా

ఈ సుదీర్ఘ పర్యటన చివరి దశ నమీబియా.

భారత ప్రధాని నమీబియాలో పర్యటించడం ఇది మూడోసారి.

నమీబియాఅధ్యక్షుడునెతుంబో నంది- నదిత్వాతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

నమీబియాపార్లమెంటునుఉద్దేశించి ప్రసంగించనున్నారు.గ్రీన్ ఎనర్జీ, వాటర్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, భారతదేశ యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అమలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి.

ఈ పర్యటన భారతదేశం తన "గ్లోబల్ సౌత్" దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడంతోపాటు కీలకమైన ప్రాంతీయ, అంతర్జాతీయ వేదికలపై తన ప్రభావాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషించనుంది. రక్షణ, వాణిజ్యం, ఇంధన భద్రత, వ్యూహాత్మక ఖనిజాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించడంపై ఈ పర్యటన ప్రధానంగా దృష్టి సారించనుంది.

# పరిశ్రమలు మృత్యు కూపాలా..

హైదరాబాద్, జూలై 2, పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుంది. అనేక మందికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. కానీ అదే సమయంలో పరిశ్రమలు మృత్యువుకు మూలంగా మారుతున్నాయి.

అనేక పరిశ్రమల్లో ఇటీవల జరుగుతున్న ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆసియాఖండంలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడ అయిన పటాన్ చెరు లో కార్మికులు తరచూ ప్రాణాలు కోల్పోతున్నారు. యాజమాన్యం నిర్లక్ష్య వైఖరితో పాటు ప్రభుత్వ అధికారుల ఉదాసీనత వెరసి కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఎన్ని ప్రమాద ఘటనలు జరిగినా తూతూ మంత్రంగా విచారణలు జరపడం, రెండు రోజుల తర్వాత మళ్లీ మామూలే.మామూళ్లకు అలవాటుపడిన ప్రభుత్వ అధికారులు చూసీ చూడటనట్లు వ్యవహరించడం వల్లనే ఈ దారుణం చోటు చేసుకుంది పటాన్ చెరులోని పాశమైలారం పారిశ్రామిక వాడలో సియాచీ రసాయన పరిశ్రమలో జరిగిన రియాక్టర్ పేలుడులో 35 మంది కార్మికులు మరణించారు. 36 మంది వరకూ తీవ్రగాయాల పాలయ్యారు. మృతుల సంఖ్య 47 వరకూ చేరుకునే అవకాశముంది.

పటాన్ చెరు నియోజకవర్గంలో మొత్తం నాలుగు వేల వరకూ పరిశ్రమలున్నాయి. ఇందులో దాదాపు రెండు వేల వరకూ రసాయన పరిశ్రమలే ఉన్నాయి. వీటిని తనిఖీ చేయాలంటే పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది అవసరం. కానీ అరకొర సిబ్బందితో కార్మికుల రక్షణకు సంబంధించిన చర్యలు ఏమీ తీసుకోవడం లేదు. వేల సంఖ్యలో ఉద్యోగులు పని చేస్తున్నా తనిఖీ చేయడానికి పది మంది కూడా లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి... రసాయన పరిశ్రమలో పనిచేయాలంటే అందులో అనుభవం, నిష్ణాతులైన కార్మికులను నియమించుకోవాలి. వారికి శిక్షణ ఇవ్వాలి. కానీ అవేమీ జరగకుండా తక్కువ వేతనానికి వచ్చే ఒడిశా, ఉత్తర్ ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి కార్మికులను తెప్పించుకుని వారిపై సూపర్ వైజర్ ను నియమించి పని కానిచ్చేస్తున్నారు.పటాన్ చెరు, పాశమైలారం, బొల్లారం, జిన్నారం, గుమ్మడిదల ప్రాంతాల్లో అనేక పరిశ్రమలున్నా తనిఖీలు మాత్రం జరగకపోవడంతో యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంది. సరైన రక్షణ చర్యలు కూడా తీసుకోవడం లేదు.. పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ, కార్మిక శాఖ ఇలా తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు లోపాలను పరిశీలించి పరిశ్రమల యాజమాన్యానికినోటీసులు జారీ చేయాలి. కానీ తనిఖీలు చేయకుండానే పరిశ్రమలకు సర్టిఫికేట్లు ఇచ్చేస్తున్నారు. కేవలం ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేసే అన్ని శాఖల అధికారులు తర్వాత మళ్లీ మామూలు అవుతున్నారు. బాయిలర్లు, రియాక్టర్లు పేలడం సర్వసాధారణంగా మారింది. కెమికల్ ఫ్యాక్టరీలు కావడంతో విషవాయువులు కూడా ప్రమాదకరంగా మారి కార్మికులను బలిగొంటున్నాయి. భద్రతా ప్రమాణాలను పాటించని పరిశ్రమలపై ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే ఈ మృత్యుఘోష మాత్రం ఆగే అవకాశం లేదు.

ఇంకా ఎంత మంది

సిగాచీ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్య 44 మందికి చేరింది. నలభై మూడు మంది ఆచూకీ కనిపించడం లేదు. నిన్న ఉదయం ప్రారంభమయిన రెస్క్యూ పనులు నిరంతరం కొనసాగుతున్నాయి. భవనం పేలుడు ధాటికి కూలి పోవడంతో శిధిలాల కింద ఎక్కువ మంది ఉంటారని, మరో ఇరవై మంది వరకూ ఉంటారని చెబుతున్నారు. కంపెనీ యాజామాన్యం కూడా నలభై మూడు మంది కార్మికుల జాడ కనిపించడం లేదని తెలిపింది. ఇప్పటి వరకూ మరణించినప్పటికీ ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని చెబుతన్నారు. గల్లంతయిన వారు ఇక జీవించే అవకాశం లేదని అక్కడ రెస్క్యూ పనులు చేపట్టిన అధికారులు చెబుతున్నారు. సిగాచీ ఫస్ట్ షిఫ్ట్ లో రియాక్టర్ పేలడంతో కార్మికులు అందులో చిక్కుకుపోయారు. సహాయకచర్యలు వెంటనే ప్రారంభించినా ఫలితం లేకుండా పోయింది. ప్రమాదం జరిగిన సమయంలో మొత్తం 108 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. 32 మంది వరకూ ప్రస్తుతం ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒక్క ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలోనే 35 మృతదేహాలున్నాయి. వీరంతా బీహార్, ఉత్తర్ ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన వారు అత్యధికంగా ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారు తక్కువగానే ఉన్నారు. మృతదేహాలను గుర్తించే పనిలో అధికారులున్నారు. వారి కుటుంబీకులను రప్పించి మృతదేహాలను గుర్తుపట్టే కార్యక్రమాన్ని చేపట్టారు.సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ పదహారుగురు మరణించారు. పేలుడు ధాటికి శరీరంలో ఎనభై శాతం వరకూ గాయాలు కావడంతో చివరకు తుది శ్వాస విడిచారు. మంటలు భారీగా ఎగిసిపడటంతో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరికి భవనాల శిధిలాలు తగిలి గాయాలయ్యాయి. మరికొందరు శిధిలంగా ఉన్న భవనం కింద ఉండవచ్చని భావిస్తున్నారు. ఇంకా శిధిలాల వెలికితీత కార్యక్రమం కొనసాగుతుంది. కార్మికులతో పాటు కంపెనీలో పనిచేస్తున్న ఆఫీసర్లు కూడా మరణించారు. సంగారెడ్డిలో మృతుల కుటుంబాల కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. తమ వారు కనిపించడం లేదంటూ కార్మిక కుటుంబాలు వచ్చి అక్కడ పేర్లు నమోదు చేస్తున్నాయి. ఆ నలభై మూడు మంది ఎక్కడున్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది

పరారీలో యాజమాన్యం

పాశమైలారంలోని సిగాచీ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్య నలభైకి దాటింది. నలభై మూడు మంది ఆచూకీ కనిపించడం లేదు. అయినా పరిశ్రమ యాజమాన్యం ఇంత వరకూ పరిశ్రమ వద్దకు రాలేదు. ప్రమాదం జరిగి ఇరవై నాలుగు గంటలు గడుస్తున్నా యాజమాన్యం మాత్రం కంపెనీ పరిసర ప్రాంతాల్లోకి రాలేదు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న ఉదయం ప్రమాదం జరిగి నలభై మంది వరకూ మరణించి, నలభై మూడు మంది వరకూ మిస్ అయితే యాజమాన్యం ఎందుకు రాలేదని నిలదీశారు. కార్మికులు ప్రమాదానికి గురై ఇంత విపత్తు సంభవించినప్పటికీ రాకపోవడానికి కారణాలేంటి అని ప్రశ్నించారు. ప్రస్తుతం సిగాచీ పరిశ్రమలోని ఉన్నతాధికారులతో యాజమాన్యం చర్చలు జరుపుతుంది. కార్మికులకు జీవిత బీమా సౌకర్యం ఉందని చెబుతున్నారు. గాయపడి చికిత్స పొందుతున్న వారి వైద్య ఖర్చులన్నీ ఎవరి అనుమతులు లేకుండానే తాము ఖర్చు చేస్తామని అక్కడ పరిశ్రమకు చెందిన అధికారులు చెబుతున్నారు. యాజమాన్యం పత్తా లేకుండా పోవడానికి గల కారణాలపై చర్చ జరుగుతుంది. ఇంత బీభత్సమైన ఘోరమైన ప్రమాదం జరిగినప్పటికీ తప్పించుకు తిరగడం ఏంటని పలువురు కార్మిక కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి. మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు వారిపై దాడికి దిగే అవకాశముందని భయపడి ఈ ప్రాంతానికి రాలేదని కుంటి సాకులు చెబుతున్నారు. కానీ ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడంతో పాటు రియాక్టర్ పేలుడువల్లనే జరిగిందా? లేక మరేదైనా కారణమా? అన్నది తేల్చడానికి కూడా యాజమాన్యం ముందుకు రావాలని కార్మిక కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. పరిశ్రమ యాజమాన్యమే ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని ప్రభుత్వం కూడా గట్టిగా చెబుతుంది. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి పరిహారం కూడా పెద్ద స్థాయిలో ఉండేలా చూసేందుకు యాజమాన్యంతో చర్చించాలంటే వారు రాకుంటే ఎలా సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం మాట్లాడాలంటే ఎవరిని సంప్రదించాలి? అని రేవంత్ రెడ్డి సీరియస్ గానే ప్రశ్నించారు. పరిహారంపై ఎవరు డిసైడ్ చేస్తారంటూ నిలదీశారు. మొత్తం మీద ఇంత మంది ప్రాణాలు పోయినా యాజమాన్యం రాకపోవడం పట్ల నిరసన వ్యక్తమవుతుంది.

# రామచంద్రరావుకు అంత వీజీయే కాదు...

హైదరాబాద్, జూలై 2, తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికలు ఎట్టకేలకు నిర్వహించారు. కొత్త సారధిగా మాజీ ఎమ్మెల్యే ఎన్.రామచందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు మంగళవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, సీనియర్ నాయకులు రామచందర్‌రావును అభినందించారు. శుభాకాంక్షలు తెలిపారు. బీసీ నినాదం వేళ.. ఓసీ నేత తెలంగాణ సారథి కావడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. మరోవైపు కొత్త సారథికి పార్టీలో సరికొత్త సవాళ్లు ఎదురుకాబోతున్నాయి.తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎన్. రామచందర్‌రావు ముందు రాజకీయ సవాళ్లు, అవకాశాలతో కూడిన కీలక బాధ్యత ఉంది. రాష్ట్రంలో మూడు నెలల్లో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో సాధించిన విజయాలను కొనసాగిస్తూ, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం సాధించాలన్న బీజేపీ అధిష్టానం ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉంది. పార్టీలోని అసంతృప్తులను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో సంస్థాగత బలోపేతం చేయాల్సి ఉంది.ఎవరు అనువన్నా.. కాదనా?న.. బండి సంజయ్ బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక పార్టీకి గణనీయమైన మైలేజీ వచ్చింది. గణనీయమైన పురోగతి సాధించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 1 సీటు సాధించిన బీజేపీ, 2023లో 8 అసెంబ్లీ సీట్లు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 సీట్లతో 35.08% ఓటు షేర్‌ను సాధించింది. ఈ విజయాలను స్థానిక సంస్థల ఎన్నికలైన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించడం రామచందర్‌రావు ముందున్న తొలి సవాలు. ఈ ఎన్నికలు పార్టీ క్షేత్రస్థాయి బలానికి పరీక్ష. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ సందేశాన్ని విస్తృతంగా చేరవేయడం కీలకం. వచ్చే ఏడాది జరిగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గతానికన్నా బలమైన ప్రదర్శన చేయడం రామచందర్‌రావు ఎదుర్కొనే మరో సవాల్.రామచందర్‌రావు నియామకం పార్టీలో కొంత వివాదానికి దారితీసింది. ముఖ్యంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ వంటి నాయకులు అధ్యక్ష పదవికి ఆశించారు. అయితే రామచందర్‌రావును ఎంపిక చేయడం వెనుక అధిష్ఠానం ఆలోచన అతని అనుభవం, ఆర్‌ఎస్‌ఎస్‌తో సన్నిహిత సంబంధాలు, వివాదరహిత ఇమేజ్ కీలకంగా ఉన్నాయి. అయితే, రామచందర్‌రావుకు ఇప్పుడు అసంతృప్త నాయకులను కలుపుకొని, వివిధవర్గాల మధ్య సమతుల్యత సాధించడం అతిపెద్ద సవాల్. రాజాసింగ్ వంటి నాయకుల అసంతృప్తిని తగ్గించడం, ఈటల రాజేందర్ వంటి బీఆర్‌ఎస్ నుంచి వచ్చిన సీనియర్ నాయకులను సమర్థవంతంగా వినియోగించుకోవడం నాయకత్వ నైపుణ్యానికి ఓ పరీక్ష.

రామచందర్‌రావు గతంలో సంఘటన పర్వ్ సభ్యత్వ డ్రైవ్‌లో కన్వీనర్‌గా పనిచేసి, తెలంగాణలో బీజేపీ సభ్యత్వాన్ని 12 లక్షల నుంచి 40 లక్షలకు పెంచారు. ఈ అనుభవం ఆయనకు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ఉపయోగపడనుంది. అయితే, రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లతో తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో, గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆధారాన్ని విస్తరించడం, యువత, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఓబీసీ మోర్చా, ఏబీవీపీ వంటి విభాగాల ద్వారా ఆకర్షించడం అవసరం.2028లో తెలంగాణలో అధికారం సాధించాలన్న బీజేపీ అధిష్టానం లక్ష్యం రామచందర్‌రావుపై ఒత్తిడిని పెంచుతుంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ 65 సీట్లతో అధికారంలోకి రాగా, బీఆర్‌ఎస్ 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఈ రెండు పార్టీలను ఢీకొట్టి, రాష్ట్రంలో మొదటిసారి అధికారంలోకి రావాలంటే, రామచందర్‌రావు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఓటు బ్యాంకులను చీల్చే వ్యూహాలను రూపొందించాలి. ఇందుకోసం, స్థానిక నాయకులను బలోపేతం చేయడం, హిందుత్వ ఎజెండాతోపాటు అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలను సమతుల్యం చేయడం అవసరం.తెలంగాణలో వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ, బీఆర్‌ఎస్, టీడీపీ కలిసి పోటీ చేసే అవకాశం ఉందని కొంతమంది రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రామచందర్‌రావు నియామకం వెనుక టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితిలో కుదిరితే పొత్తు పెట్టుకోవడం.. లేదంటే విపక్షాలను చిత్తు చేయాల్సిన ఎత్తులు వేయాల్సిన బాధ్యత రామచందర్‌రావుపై ఉంది. ఈ సమీకరణాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, స్థానిక స్థాయిలో పార్టీ బలాన్ని పెంచడంపై దృష్టి సారించాలి.

# రాజాసింగ్... అరవింద్...
# కమలంలో ఏం జరుగుతోంది...

హైదరాబాద్, జూలై 2, కమలం పార్టీలో ఒక్కసారిగా ముసలం పుట్టింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించి అధిష్టానం తీసుకున్న నిర్ణయం కలవరం కలిగిస్తున్నది. ఎవరూ ఊహించని విధంగా రామచంద్ర రావుకు అధ్యక్ష పదవి కట్టబెట్టడం పార్టీలో ఒక్కసారిగా అసంతృప్తి నెలకొన్నది. ఇప్పటికే గోషామహల్ శాసనసభ సభ్యుడు రాజాసింగ్ భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేశారు. అంతేకాదు పార్టీ అధిష్టానం తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నుంచి తాను వెళ్లిపోతున్నట్టు.. ఇతర రాజకీయ పార్టీలో చేరేది లేదని స్పష్టం చేశారు. రాజాసింగ్ ఉదంతం మర్చిపోకముందే.. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ మరో బాంబు పేల్చారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో ధర్మపురి అరవింద్ కూడా ఉన్నారు. ఆయన నామినేషన్ కూడా దాఖలు చేసినట్టు తెలుస్తోంది. దీంతో అరవింద్ లేదా ఈటల రాజేందర్ తెలంగాణకు బిజెపి అధ్యక్షుడవుతారని ప్రచారం జరిగింది. కానీ అనూహ్యంగా అధిష్టానం తీసుకున్న నిర్ణయం ఒకసారిగా సంచలనం కలిగించింది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావును పార్టీ అధిష్టానం ఎంపిక చేయడం కార్యకర్తలనే కాదు నాయకులను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. రామచంద్రరావు ఎంపిక విషయంలో తుది వరకు బిజెపి అధిష్టానం గోప్యత పాటించింది. చివరికి మాజీ ఎమ్మెల్సీ ని నామినేషన్ దాఖలు చేయాలని పార్టీ పెద్దలనుంచి ఆదేశాలు రావడంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది.

ఎప్పుడైతే అధిష్టానం నుంచి ఆ కబురు వచ్చినట్టు తెలిసిందో.. వెంటనే గోషామహల్ ఎమ్మెల్యే స్పందించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా అధిష్టానం రామచంద్రరావును అధ్యక్షుడిగా ఎంపిక చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. వెంటనే తన రాజీనామా లేఖను ప్రస్తుత అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందించారు. ఇదే సమయంలో ఆయన హై కమాండ్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.. హై కమాండ్ వైఖరిపై ఆగ్రహంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్టు రాజాసింగ్ వెల్లడించారు.రాజాసింగ్ ఉదంతాన్ని మర్చిపోకముందే నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ సామాజిక మాధ్యమాలలో కీలక ప్రకటన చేశారు.. వ్యక్తిగత కారణాలవల్ల పార్టీలో జరిగే అధికారిక కార్యక్రమాలకు తాను హాజరు కాలేకపోతున్నానని ప్రకటించారు. ధర్మపురి అరవింద్ ఇటీవల తన నియోజకవర్గంలో పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను పిలిచారు. ఆరోజు కార్యక్రమంలో ధర్మపురి అరవింద్ ఉత్సాహంగా ఉన్నారు. మరుసటి రోజు అధ్యక్షుడిగా రామచంద్రరావును అధిష్టానం ఖరారు చేయడంతో ఆయన ఒక్కసారిగా మనస్థాపానికి గురయ్యారు. పార్టీ కార్యాలయానికి కూడా రాలేదని ఆయన అనుచరులు చెబుతున్నారు. రామచంద్రరావును అధ్యక్షుడిగా నియమించిన మరుసటి రోజు అంటే మంగళవారం నాడు తన సామాజిక మాధ్యమాలలో.. వ్యక్తిగత కారణాలవల్ల పార్టీ కార్యక్రమాలకు ఈరోజు హాజరు కాలేకపోతున్నానని ఒక పోస్ట్ చేశారు.రామచంద్రరావును అధ్యక్షుడిగా ఎంపిక చేయడం ధర్మపురి అరవింద్ కు ఇష్టం లేదని తెలుస్తోంది. అధిష్టానం పై ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయలేకపోయినప్పటికీ.. తన ఆగ్రహాన్ని ఇలా పరోక్షంగా వ్యక్తం చేశారని తెలుస్తోంది. పార్టీ అధ్యక్ష పదవిపై అరవింద్ చాలా ఆశలు పెట్టుకున్నారు. అయితే హై కమాండ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడంతో ఆయన అంతర్మథనంలో పడ్డారని తెలుస్తోంది. అందువల్లే పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్టు సమాచారం.

# పూర్ణచంద్ చుట్టూనే కథంతా...

అదిలాబాద్, జూలై 2, పాత్రికేయురాలు స్వేచ్ఛ మరణానికి సంబంధించిన కేసులో రకరకాల విషయాలు వెలుగుచూస్తున్నాయి. స్వేచ్ఛ మరణానికి సంబంధించి ఆమె కూతురు అరణ్య, తండ్రి శంకర్ ఇప్పటికే సంచలన విషయాలు వెల్లడించారు. స్వేచ్ఛ తల్లి శ్రీదేవి కూడా గతంలో తమ కుటుంబంలో చోటు చేసుకున్న విషయాలను కూడా ప్రకటించారు. అవన్నీ కూడా స్వేచ్ఛకు అనుకూలంగా, పూర్ణకు వ్యతిరేకంగా ఉన్నాయి. ఇవి జరుగుతుండగానే పూర్ణ భార్య స్వప్న ఒక్కసారిగా వెలుగులోకి వచ్చారు. ఆమె కూడా కీలక విషయాలు వెల్లడించారు. స్వప్న వెల్లడించిన విషయాలలో పూర్ణ బాధితుడిగా కనిపిస్తున్నాడు.

అరణ్య, శంకర్, శ్రీదేవి, స్వప్న.. ఈ నలుగురు కాకుండా స్వేచ్ఛ అంతరంగిక విషయాలు తెలిసినవారు కొందరు ఉన్నారు. అయితే వారు చెబుతున్న విషయాలు ఇప్పుడు సంచలనంగా మారాయి. స్వేచ్ఛను పెళ్లి చేసుకుంటానని పూర్ణ మాట ఇచ్చాడట. అంతేకాదు ఆమె మీద ఒత్తిడి తీసుకొచ్చి భర్త నుంచి విడాకులు తీసుకునే విధంగా చేశాడట. అతడిని నమ్మిన స్వేచ్ఛ అదేవిధంగా విడాకులు ఇచ్చిందట. విడాకులు ఇచ్చిన తర్వాత పెళ్లి చేసుకోవాలని ప్రతిపాదన తీసుకొస్తే పూర్ణ దాటవేసేవాడట. ఇక ఇటీవల కూడా ఆమె అదే ప్రస్తావన తీసుకొస్తే పెళ్లి చేసుకునేది లేదని స్పష్టంగా చెప్పాడట. తనకు పొలిటికల్ గా సపోర్టు ఉందని.. ఆర్థికంగా తాను బలవంతుడిని చెప్పి స్వేచ్ఛను బెదిరించాడట. దీంతో మనస్థాపానికి గురైన స్వేచ్ఛ ఆత్మహత్యకు పాల్పడిందని తెలుస్తోంది. ఇక పోలీసుల విచారణలో పూర్ణ కీలక విషయాలు వెల్లడించినట్టు తెలుస్తోంది. పూర్ణ ప్రస్తుతం రాజ్యసభ మాజీ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ దగ్గర చేస్తున్నట్టు వెల్లడించాడు. స్వేచ్ఛతో తనకు ఉన్న బంధం గురించి సంతోష్ కుమార్ కు తెలుసని, మిగతా రాజకీయ నాయకులకు కూడా తెలుసని పూర్ణ చెప్పినట్టు తెలుస్తోంది. మరోవైపు పూర్ణచందర్ గడిచిన 15 సంవత్సరాలుగా స్వేచ్ఛతో కలిసి ఉంటున్నాడని పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. పెళ్లి చేసుకుంటానని చెప్పడంతోనే స్వేచ్ఛ తన భర్తకు విడాకులు ఇచ్చిందని సమాచారం. ఆ తర్వాత పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చిన ప్రతి సందర్భంలోనూ పూర్ణ దాటవేసినట్టు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలోనే ఇద్దరు మధ్య విభేదాలు ఏర్పడ్డాయని.. పెళ్లి చేసుకోకుండా తనను సంవత్సరాలకు సంవత్సరాలుగా మోసం చేస్తూ వస్తున్న నేపథ్యంలో స్వేచ్ఛ తీవ్రమైన మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసుల విచారణలో తేలింది.. మరోవైపు స్వేచ్ఛ కూతురు అరణ్యను కూడా పూర్ణ వేధించినట్టు మీడియాలో వార్తలు రావడంతో.. పోలీసులు స్వేచ్ఛ కోతులు స్టేట్మెంట్ కూడా రికార్డ్ చేసుకున్నారు. సరిగ్గా 11 రోజుల క్రితం స్వేచ్ఛ, పూర్ణ అరుణాచలం వెళ్లారు. అక్కడ నుంచి తిరిగి వస్తుండగా స్వేచ్ఛ మరోసారి అతని ఎదుట పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చింది. దీంతో పూర్ణ ఆమెతో వాగ్వాదానికి దిగాడు. అంతేకాదు తన రాజకీయ పలుకుబడి.. ఆర్థికంగా ఉన్న అండదండల వల్ల నన్ను ఏమీ చేయలేవని పూర్ణ స్వేచ్ఛను బెదిరించినట్టు తెలుస్తోంది. దీంతో తనని పెళ్లి చేసుకునే ఉద్దేశం పూర్ణకు లేదని భావించిన స్వేచ్ఛ తీవ్రమైన మనోవేదనకు గురయింది. ఆ తర్వాత మూడు రోజులకే ఆమె తీవ్రమైన ఘాతుకానికి పాల్పడింది. మరోవైపు గడచిన ఎన్నికల్లో పూర్ణచందర్ ఆదిలాబాద్ జిల్లాలోని ఓ నియోజకవర్గం టిక్కెట్ ఆశించినట్టు తెలుస్తోంది.

# 3 నెలల పాటు సఫారీకి బ్రేక్...

మహబూబ్ నగర్, జూలై 2, ఆలస్యంగా నైనా సరే వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణం ఆహ్లాదంగా ఉంది. వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి ప్రకృతి కూడా ఆకుపచ్చ వర్ణాన్ని సంతరించుకుంది. ఇక ఈ సమయంలో కాంక్రీట్ జంగిల్ లాంటి నగరాలను వదిలిపెట్టి.. అడవులను సందర్శిస్తే వచ్చే మజానే వేరు. పైగా నేటి కాలంలో ఆర్థిక స్థిరత్వం పెరిగిన నేపథ్యంలో చాలామంది వీకెండ్స్ లో భిన్నమైన ప్రాంతాలను చూసేందుకు ఇష్టపడుతుంటారు. ఇందులో నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ముందు వరసలో ఉంటుంది. ఈ ప్రాంతం అభయారణ్యం కావడంతో ఇక్కడ జంతువులు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా పులులు కూడా విస్తారంగా ఉంటాయి. ఈ సమయంలో సఫారీ ద్వారా పులులను చూసేందుకు చాలామంది ఇష్టపడుతుంటారు. తమ కెమెరాలలో వ్యాఘ్రాల ఫోటోలను బంధించి సంతోషపడుతుంటారు. అయితే ఇప్పుడు పర్యాటకులు సఫారీ వెళ్లడానికి అవకాశం లేదు. నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ప్రాంతంలో సఫారీ ఎప్పటినుంచో కొనసాగుతోంది. ఈ సఫారీలో పాల్గొనడానికి ఎక్కడెక్కడ నుంచో పర్యాటకులు వస్తుంటారు. అడవి అందాలను వీక్షిస్తూ మైమరచిపోతుంటారు. జింకల హృయలు .. నెమళ్ల నృత్యాలు.. దుప్పుల గెంతులు.. మనుబోతుల గాంభీర్యం.. పులుల వేట తంత్రం అన్నింటిని చూసి ఆనందిస్తుంటారు.. దీనికోసం ఎన్ని ప్రయాసలైనా పడతారు. ఎన్ని ఇబ్బందులు అయినా ఎదుర్కొంటారు. ఎందుకంటే పచ్చని అడవి మధ్య ఉంటే ఆ మజా వేరే విధంగా ఉంటుంది. పైగా పచ్చని అడవిలో తిరుగుతుంటే ఒత్తిడి మాయమవుతుంది.అయితే నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ప్రాంతంలో మరో మూడు నెలల పాటు సఫారీకి అవకాశం ఉండదు. ఎందుకంటే దట్టమైన నల్లమల అడవిలోకి మనుషుల ప్రవేశించే మార్గాలను జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు అటవీశాఖ అధికారులు నిషేధించారు. ఎందుకంటే ఈ మూడు నెలలను వన్యప్రాణుల సంతాన ఉత్పత్తి కాలంగా అధికారులు చెబుతున్నారు. అందువల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. సఫారీ వల్ల అడవిలోకి వెళ్లి జంతువులను ఇబ్బంది పెట్టడం సరికాదని అధికారులు చెబుతున్నారు.." ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి.. అడవులు దట్టమైన పచ్చని రంగును సంతరించుకున్నాయి. ఇలాంటి క్రమంలో జంతువులు సంతానోత్పత్తికి ఆసక్తిని చూపిస్తుంటాయి. ఇలాంటి సమయంలో జంతువులను ఇబ్బంది పెట్టకూడదు. వాటి ఏకాంతాన్ని భగ్నం చేయకూడదు. అందువల్లే మూడు నెలల పాటు టైగర్ రిజర్వ్ ప్రాంతంలో సఫారిని నిషేధించాం. సెప్టెంబర్ 30 తర్వాత సఫారీ పున: ప్రారంభమవుతుంది. అప్పటిదాకా ఈ నిషేధం కొనసాగుతూనే ఉంటుంది. నల్లమల అడవిలోకి మానవ ప్రవేశ మార్గాలను కూడా పూర్తిగా నిషేధించాం. పొరపాటున ఎవరైనా ప్రవేశిస్తే చర్యలు తీసుకుంటాం" అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం నల్లమల అడవిలో పులుల సంఖ్య గతంతో పోల్చి చూస్తే పెరిగింది. ఇక ఇటీవలి కాలంలో ఇతర ప్రాంతాల నుంచి పులులు ఈ ప్రాంతానికి వస్తున్నాయి. ఇక్కడ జింకలు, దుప్పులు విస్తారంగా ఉన్నాయి. ఫలితంగా పులులకు కావలసినంత ఆహారం లభిస్తున్నది. నీటి వనరులు కూడా ఉండడంతో పులులు స్వేచ్ఛగా విహరించగలుగుతున్నాయి. పులుల సంతతిని మరింత పెంచడానికి అటవీశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే వాటి సంతానోత్పత్తికి అనువైన వాతావరణం ఏర్పాటు చేస్తున్నారు. సఫారీపై మూడు నెలల పాటు నిషేధం విధించడం కూడా ఇందులో భాగమేనని తెలుస్తోంది.

# స్వచ్ఛంద రాజీనామా చేసిన సిద్ధార్థ్ కౌశల్



ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో, కుటుంబ సభ్యుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల తన రాజీనామాను పలు నిరాధార ఆరోపణలతో అనుసంధానం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అయితే అవన్నీ పూర్తిగా అబద్ధమని, తన రాజీనామా పూర్తిగా వ్యక్తిగత, స్వచ్ఛంద నిర్ణయమేనని ఆయన స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో తన సేవా కాలాన్ని అత్యంత సంతృప్తికరమైన ప్రయాణంగా పేర్కొంటూ? ఈ రాష్ట్రాన్ని సొంత ఊరిగా భావించానని, ఇక్కడి ప్రజలపై తనకున్న ప్రేమ ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు.

# పర్యాటక కేంద్రంగా కుప్పం

# హార్టీకల్చర్ కు దిక్సూచీగా కుప్పం

# చంద్రబాబు నాయుడు

కుప్పంలో ఆలయాల అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశాం. నియోజకవర్గంలో అన్ని ఆలయాలను పునరుద్ధరించేందుకు ప్రణాళిక చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఆయన కుప్పం పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ కుప్పంలో గోకులం షెడ్లు కూడా పెద్ద ఎత్తున కట్టించాం. నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికీ ఆవులను ఇచ్చాం. అదే ఇప్పుడు ప్రతి ఇంటికీ ఆదాయాన్ని సమకూరుస్తోందని అన్నారు.

వచ్చే రోజుల్లో కుప్పంలో 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అవుతుంది. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం బాగుండాలి. 130 ఇ- ఆటోలతో చెత్త సేకరణ చేస్తున్నాం. ఎలక్ట్రిక్ ఆటోలతో తడిచెత్త, పొడిచెత్త సేకరిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం మారింది. పర్యాటక కేంద్రంగానూ కుప్పాన్ని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేస్తున్నాం. హార్టీ కల్చర్ హబ్ రాయలసీమ అయితే దానికి దిక్సూచిగా కుప్పం మారుతుంది. వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని కుప్పం యువతకు ఉపాధి, కల్పిస్తున్నాం. కుప్పంలో డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నాం. బిల్ గేట్స్ ఫౌండేషన్ - టాటాతో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేస్తున్నాం. కుప్పం నియోజకవర్గం కోసం జననాయకుడు పోర్టల్ ద్వారా నియోజకవర్గంలో సమస్యలు, అర్జీలకు పరిష్కారం చేస్తాం. 10,393 మంది బంగారు కుటుంబాలు కుప్పంలో ఉన్నాయి. వీరందరికీ మార్గదర్శులను అనుసంధానం చేస్తామని అన్నారు.

# కల్తీ, కృత్రిమ కల్లు ...

నిజామాబాద్, జూలై 2, కల్తీ, కృత్రిమ కల్లు తయారీ కోసం వాడే రసాయనాల వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. ప్రకృతి సిద్ధంగా వచ్చే కల్లును కల్తీ చేయడం, కృత్రిమంగా రసాయనాలతో తయారు చేసి విక్రయిస్తున్నారు. కృత్రిమ కల్లు విక్రయించడంతో పేద ప్రజల ప్రాణాలు బేజారుగా మారుతున్నాయి. తాటి, ఈత చెట్ల నుంచి కల్లు అంతగా రాని ప్రస్తుత గ్రామాల్లో కొందరు కృత్రిమ కల్లును విక్రయిస్తున్నా కూలీలు, పేదలు తాగి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. కృత్రిమ, కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే క్లోరల్ హైడ్రేట్, డైజోఫాం వంటి వాటిని పెద్ద ఎత్తున మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి జిల్లాకు తరలించి సిల్లు చేస్తున్నారు. ఈ దందాను అరికట్టాల్సిన ఆబ్కారీ శాఖ చోద్యం చూస్తుందన్న విమర్శలున్నాయి. మత్తు కోసం డైజోఫాం, క్లోరల్ హైడ్రేట్, క్లోరోఫాం, ఆల్ప్రాజోలం, రుచి కోసం శాక్రిన్ కలుపుతున్నారు. మోతాదుకు మించి రసాయనాలు కలిపి తయారు చేస్తున్న కల్లును తాగుతున్న అమాయక కూలీలు, పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎప్పటికప్పుడు కల్లు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ముడుపులు పుచ్చుకుని కిమ్మనడంలేదనే ఆరోపణలున్నాయి. అదేవిధంగా గత రెండు నెలల క్రితం నస్రుల్లాబాద్ మండలంలో 68 మంది తీవ్ర అస్వస్థకు గురైనప్పటికీ కల్తీకల్లు తయారుచేసిన విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు వెనుకడుగు వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ఒకరిద్దరిపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు ఉన్నాయిబాన్సువాడ ఎక్సైజ్ సీఐ పని తీరుపై తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి ఇష్టం వచ్చినట్లు కల్లు దుకాణాలు విక్రయించేందుకు అనుమతులు ఇచ్చి గుత్తి మొక్కలు దారులకు వత్తాసు పలికారు అనే ఆరోపణలు ఉన్నాయి బాన్సువాడ ఎక్సైజ్ శాఖ పరిధిలో అనుమతులు కేవలం కొన్ని కల్లు దుకాణాలకు మాత్రమే ఉన్నాయని మిగతా కల్లు దుకాణాలు పూర్తిగా అనుమతులు లేకుండా ఎక్సైజ్ సీఐ అనుమతితోనే కొనసాగుతున్నాయని విమర్శలు వెలువెత్తుతున్నాయి ఎక్సైజ్ సీఐ పనితీరుపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకునేలా అధికారులు విచారణ చేపట్టాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నారు. కల్తీకల్లె విక్రయాలపై అక్రమంగా వెలిసిన కల్లు దుకాణంలో వెంటనే మూసి వేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ సీఐ పై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు ఉన్నత అధికారులను వేడుకుంటున్నారు.ప్రకృతి సిద్ధమైన తాటి, ఈత చెట్ల నుంచి తీసిన కల్లు ఆరోగ్యకరమైంది. స్వచ్ఛమైన ఈ కల్లును సేవించడం వల్ల కిడ్నీ సంబంధిత సమస్యలు సైతం నయమవుతాయి. డిమాండ్ మేరకు ఉత్పత్తి లేకపోవడం, మద్యం ధరలు ఎక్కువగా ఉండటంతో రోజువారీ కూలీలు కృత్రిమంగా లభించే కల్లుకు అలవాటుపడుతున్నారు. ప్రజల్లోని ఈ బలహీనతను కొంత మంది కల్లు వ్యాపారులు సొమ్ము చేసుకుంటారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో క్లోరోహైడ్రేట్, డైజోఫామ్, ఆల్ఫాజోలమ్ వంటి ప్రమాదకరమైన రసాయణాలను వినియోగించి కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. అక్రమ కృత్రిమ కల్లును అరికట్టాలని కోరుతూ వెలిసిన అనుమతులు లేని కల్లు కాంపౌండ్లను సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. కల్తీ కృత్రిమ కల్లు తయారీదారులపై విక్రయదారులపై కేసులు నమోదు చేసేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం. ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లు విక్రయదారులు తో కుమ్మక్కై మామూళ్లు మత్తులో జోగుతూ కేసులో వేసేందుకు నసే మిరా అంటున్నారు. కల్తీ కల్లు విక్రయదారులు తయారీదారులు ఎక్సైజ్ శాఖ అధికారులతో అమ్యామ్యలు కొనసాగిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. కేవలం ఒకరిద్దరిపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అసలైన సూత్రధారులు పై కేసులు నమోదు చేసి అనుమతులు లేని కల్లు దుకాణాలను వెంటనే సీజ్ చేయాలని బాధ్యత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. బాన్సువాడ ఎక్సైజ్ శాఖ పరిధిలోని కల్లు దుకాణాలు కల్లు డిపోల ఏర్పాటుకు ఉచ్చలవిడిగా అనుమతులు ఇస్ మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శలు తీవ్రంగా ఉన్నాయి అంతే కాకుండా ఒక్కో గ్రామంలో ఒకటి లేదా రెండు కల్లు దుకాణాలు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాల్సి ఉన్నప్పటికీ విచ్చలవిడిగా కల్లు దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇస్తూ కల్లు తయారీదారులతో విక్రయదారులతో కుమ్మక్కై ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆరోపణలు కూడా తీవ్రంగా ఉన్నాయి.గతంలో లైసెన్సుల జారీలు రెన్యువల్ లైసెన్సుల జారీలో భారీగానే అమ్యామ్యాలు అందినట్లు విశ్వాసనీయ సమాచారం. బాన్సువాడ ఎక్సైజ్ శాఖ పరిధిలో ఎక్సైజ్ సీఐ పై గతంలో కల్లుమామూల దారులు విక్రయదారులు తీవ్ర విమర్శలు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా బాన్సువాడ ఎక్సైజ్ శాఖ పరిధిలో అనుమతులు లేని కల్లు దుకాణాలను వెంటనే తొలగించాలని ఎక్సైజ్ శాఖ అధికారులు సీఐ పై పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నారు.

## నా మాటల్ని అపార్థం చేసుకోవద్దని కోరుతున్నాను. చరణ్ గారితో నాకు మంచి అనుబంధం ఉంది. రామ్ చరణ్ గారికి, ఆయన అభిమానులకు క్షమాపణలు చెబుతున్నాను: నిర్మాత శిరీష్ రెడ్డి



తెలుగు సినీ ప్రేక్షకులకు, మెగా అభిమానులకు నమస్కారం. మా ఎస్వీసీ సంస్థకు, రామ్ చరణ్ గారికి, చిరంజీవి గారికి ఎంతో అవినాభావ సంబంధం ఉంది. చరణ్ గారికి నాకు మంచి అనుబంధం ఉంది. నేను అభిమానించే హీరోల్లో రామ్ చరణ్ గారు ఒకరు. ఆయన్ని అవమానపరచడం గాని, కించపరచడం గాని నా జన్మలో ఎప్పుడూ చేయను. నేను ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన గురించి చిన్న మాట దొర్లినా అది నా తప్పే. అది జరిగిందని అభిమానులు అనుకుంటున్నారు కాబట్టి నిజంగానే క్షమాపణలు చెబుతున్నాను. చరణ్ గారికి కూడా క్షమాపణలు చెబుతున్నాను. చరణ్ గారితో నాకు ఉన్నటువంటి రిలేషన్‌షిప్‌ను పాడుచేసుకోదల్చుకోలేదు. ఈరోజు జనం మాట్లాడుకుంటున్న మాటలు, బయట ట్రోలింగ్, అభిమానుల బాధలు నేను అర్థం చేసుకోగలను. ఎందుకంటే ఒక హీరోని అలా అన్నప్పుడు ఎవరూ భరించలేరు. నేను అన్న ఇంటెన్షన్ అది కాదు. మాకున్న రిలేషన్‌షిప్ క్లోజ్‌నెస్‌లో నేను మాట దొర్లానే తప్పా ఆయన్ని అవమానపరచడానికి కాదు.

మెగా హీరోలందరితోనూ మాకు మంచి అనుబంధం ఉంది. వరుణ్ తేజ్ గారితో 'ఫిదా' చేశాం. సాయితేజ్ గారితో రెండు సినిమాలు చేశాం. చరణ్ గారితో రెండు సినిమాలు చేశాం. చిరంజీవి గారు దిల్ రాజు గారితో, మాతో మాట్లాడుతూనే ఉంటారు. ఇంత మంచి అనుబంధం ఉన్నవారిని అవమానపరిచే అంత మూర్ఖుడిని కాదు. దయచేసి అభిమానులందరూ అర్థం చేసుకోవాలి.

సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' చరణ్ గారు ఒప్పుకోకపోతే ఆ సినిమా రిలీజ్ అయ్యేది కాదు. ఆయన మనసు గొప్పది కాబట్టి ఆ సినిమాను కూడా రిలీజ్ చేసుకోండి అని ఒక గొప్ప మనసుతో ఒప్పుకున్న వ్యక్తి చరణ్ గారు. ఆయన్ని ఎందుకు అవమాన పరుస్తాం. నా మాటల్ని అపార్థం చేసుకోవద్దని కోరుతున్నాను. ఫ్యాన్స్ కి క్షమాపణలు చెబుతున్నాను. దయచేసి మా రిలేషన్‌ను పాడు చేయొద్దు. మళ్లీ నెక్స్ ఒక ప్రాజెక్టు రెడీ అయింది. నెక్స్ చరణ్ గారితో సినిమా తీయబోతున్నాను. మా ఇద్దరి మధ్య ఎలాంటి అభిప్రాయ భేదాలు తీసుకురావద్దని అందర్నీ వేడుకుంటున్నాను.

తెలుగు ప్రజలందరూ కూడా గమనించాలి. నాకు చరణ్ గారితో మంచి రిలేషన్ ఉంది. ఆయన గురించి నేను ఎప్పుడూ తప్పుగా మాట్లాడను. నేను ఫస్ట్ ఇంటర్వ్యూ ఇచ్చాను కాబట్టి, నాకు తెలియకుండా ఏదైనా మాట దొర్లిందేమో. అది కూడా అర్థం చేసుకోవాలని అందరిని కోరుతున్నాను. థాంక్యూ వెరీ మచ్.

## అజైల్ ప్లాట్ఫామ్ను సమర్థవంతంగా వినియోగించాలి ?

### బుడితి రాజశేఖర్, ఐ.ఏ.ఎస్.ప్రత్యేక కార్యదర్శి వ్యవసాయ ఎ సహకారం.

వెలగపూడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ అభివృద్ధిలో మరో కీలకమైన ముందడుగు వేసింది. అజైల్ యాప్ను బుడితి రాజశేఖర్, ఐ.ఏ.ఎస్. ప్రత్యేక ముఖ్య కార్యదర్శి (వ్యవసాయ శాఖ), ఈరోజు సచివాలయంలో అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన రాజశేఖర్, విత్తనాలు ఎరువులు, పురుగుమందులు వంటి వ్యవసాయ వనరుల లైసెన్సింగ్ వ్యాపారానికి సంబంధించిన అన్ని భాగస్వాములు అజైల్ ప్లాట్ఫామ్ను తప్పనిసరిగా అనుసరించి, సక్రమంగా వినియోగించాలంటూ తెలిపారు. ఇది ఒక నవీకరించబడిన, అభివృద్ధి చెందిన, కేంద్రీకృత డిజిటల్ ఇన్పుట్ మేనేజ్మెంట్ సిస్టం అని పేర్కొన్నారు.

అజైల్ ప్లాట్ఫామ్ విశేషాలు:

ఎస్. ఢిల్లీ రావు, ఐ.ఏ.ఎస్., వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ, అజైల్ అనేది కొత్త తరం సంపూర్ణ లైసెన్సింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ అని తెలిపారు. ఇది కాగిత రహిత, పారదర్శక, ప్రామాణికమైన వ్యవస్థగా పనిచేస్తుందని వివరించారు.

# ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి అమలుకు కలెక్టర్లే మార్గదర్శకులు

### పథకాల ఫలితాలు పేదల గుడిసె వరకు చేరాలి
### కలేక్టర్లకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి సూచన
### 8 జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో సమావేశం



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలు, పేదల కలలను సాకారం చేసే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసి వాటి ఫలితాలు పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపైనే ఉందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న ఈ రెండు పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లు నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు.

బుధవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో నిర్మల్, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల , వనపర్తి జిల్లాల కలెక్టర్లతో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ "ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడితే స్వరాష్ట్రంలో పదేళ్లలో ఎదుర్కొన్న భూ సమస్యలకు విముక్తి లభిస్తుందని , సొంతింటి కల నెరవేరుతుందని తెలంగాణ ప్రజానీకం అత్యంత నమ్మకం విశ్వాసంతో మాకు అధికారం అప్పగించారు. వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి ఆలోచనల మేరకు రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా భూభారతి చట్టానికి, అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టాం. చట్టాన్ని రూపొందించడం ఒక ఎత్తైతే దాన్ని అమలు చేయడం మరో ఎత్తు. ఈ చట్టం ఫలితాలు ప్రతి పేదవానికి అందినప్పుడే చట్టం సార్ధకత నెరవేరుతుంది. ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాల్సిన గురుతరమైన బాధ్యత మీ అందరిపై ఉంది. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే సామాన్యుడు సైతం సంతోషపడేలా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలి. ఇందిరమ్మ ఇండ్ల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాకూడా దాని ప్రభావం ఇందిరమ్మ ఇండ్లపై పడకుండా ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నాం. మీరు చేయాల్సింది లబ్దిదారుల ఎంపిక, ఇండ్ల మంజూరు, నిర్మాణ పనుల పర్యవేక్షణ. ఈ మూడు అంశాలను పకడ్బందీగా పర్యవేక్షించాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించాలి. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఈ రెండు పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి . అనర్హులని తేలితే ఇంటి నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేయడానికి వెనుకాడ వద్దు.



ప్రతి ఇల్లు అర్హులకే అందాలి. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక అందేలా పర్యవేక్షించాలి అలాగే ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్ ఇటుకల కోసం మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది, వీలైనంత త్వరితగతిన ఈ కమిటీలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలి" అని సూచించారు.

## ఏజేఎల్ కు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నకిలీ లావాదేవీలు జరిపారు

### ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సంచలన ఆరోపానాలు

న్యూఢిల్లీ, జులై 02 నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సోనియా, రాహుల్ గాంధీలకు సంబంధమున్న అసోసియేటెడ్ జనరల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నకిలీ లావాదేవీలు జరిపారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపించింది. బుధవారం న్యూఢిల్లీ కోర్టులో ఈడీ తరఫు న్యాయవాది అదనపు సోలిసిటర్ జనరల్ వి. రాజు తన వాదనలు వినిపించారు. చాలా ఏళ్లుగా వీరు మోసపూరితంగా ఇలా అద్దె చెల్లించారన్నారు.అందుకు సంబంధించిన రశీదులను వీరు తయారు చేశారని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతల సూచనల మేరకే ఈ నగదును వీరు ఇలా ఏజేఎల్‌కు బదిలీ చేశారని కోర్టుకు విన్నవించారు. ఇదే తరహాలో.. అంటే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల సూచనల మేరకు అడ్వర్టైజ్‌మెంట్ నిధులు సైతం దారి మళ్లించారని వివరించారు. ఇటువంటి మోసపూరిత మార్గాల ద్వారా వచ్చిన ఆదాయం నేరమని ఈడీ తరఫు న్యాయవాది ఈ సందర్భంగా కోర్టుకు స్పష్టం చేశారు.ఇక ఈ కేసులో దాతలను సైతం ఈడీ ఇప్పటికే ప్రశ్నించిందని గుర్తు చేశారు. అలాగే సీనియర్ నేతలను సైతం విచారించిందని చెప్పారు. అలాగే షేర్ల బదిలీపై ప్రశ్నించాల్సి ఉందన్నారు. సుమన్ దుబే షేర్లను సోనియా గాంధీకి, ఆస్కార్ ఫెర్నాండేజ్ షేర్లను రాహుల్ గాంధీకి బదిలీ చేశారన్నారు. కానీ ఆ తర్వాత ఈ షేర్లను ఆస్కార్ ఫెర్నాండెజ్‌కు తిరిగి బదిలీ చేశారని సోదాహరణగా కోర్టుకు ఆయన వివరించారు. ఇవన్నీ నకిలీ లావాదేవీలని న్యాయవాది వి రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయితే 2015 వరకు ఇద్దరు వ్యక్తులు మాత్రమే ఈ సంస్థ ద్వారా లబ్ధి పొందారని.. వారిద్దరు సోనియా, రాహుల్ గాంధీలు మాత్రమేనని కోర్టుకు న్యాయవాది వి. రాజు తెలిపారు.

## పొలం పిలుస్తోంది రా




బ్రహ్మంగారిమఠం మైదుకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని యస్.మైదుకూరు మండలంలోని వనిపెంట రైతు సేవా కేంద్రం పరిధిలోని వనిపెంట , పోతిరెడ్డిపల్లి లో గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి శ్రీ. ఈ.బాల గంగాధర్ రెడ్డి ,కే వి కె శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్ పాల్గొనడం జరిగింది. రైతు సేవా కేంద్రం సహాయకులు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది.లూజు విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదు అని తెలిపారు.జింక్ సల్ఫేట్, జిప్సం 50% సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క ఖీఐ లో పంట నమోదు తప్పనిసారిగా చేయించుకోమని రైతులకు సూచించారు . మరియు ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవలు గురించి వివరించారు వరి నారు నాటుట కు వారం రోజుల ముందు సెంటు విస్తీర్ణముకు 160 గ్రాములు చొప్పున కార్బోఫురాన్ గుళికలు వేసుకోవాలి.రసం పీల్చు పురుగులు, ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారణ జరుగుతుంది..అలాగే కాలి బాటలు,నారు కొసలు తుంచి నాటడం, గట్ల వెడల్పు పెంపు, జింక్,పొటాష్ వాడకం, నత్రజని సమతుల వాడకం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగింది. అలాగే.80% సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది. కె వి కే, ఐఎఐ శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్ మాట్లాడుతూ అరటి, పసుపు పంటల్లో వచ్చే చీడపీడల గురించి వాటి నివారణ చర్యలు గురించి వివరించారు, పకృతి వ్యవసాయ సిబ్బంది ద్రవ జీవామృతం తయారు చేసుకునే విధానాన్ని డెమో ద్వారా చూపించడం జరిగింది

# సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి...



కొలిమిగుండ్ల జులై 2 కోయిలకుంట్ల మండలంలోని గుల్లదుర్తి గ్రామంలో బుధవారం నాడు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు ప్రజలు కలిసి పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో 7 లక్షల రూపాయలతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను, మరియు సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రజలకు వివరించారు. గత వైసిపి ప్రభుత్వం కంటే ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ టిడిపి నాయకులు , కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లపై చర్యలలో జాప్యమేల !

### -స్పందించకపోతే 9న డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా.
### -యుటిఎఫ్ కడప జిల్లా శాఖ హెచ్చరిక.



బద్వేలు ఇటీవల విద్యాశాఖ చేపట్టిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ బదిలీల మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నందు ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించవలసిన స్థానాల కంటే అధికంగా కేటాయించి, బదిలీల చట్టం-2025ను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు డి.గంగిరెడ్డి, సావిత్రమ్మలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు ప్రశ్నించారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే జులై 9వ తేదీ కడప డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. బుధవారం ఉదయం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షేక్ శంషుద్దీన్ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పక్షాన ధర్నా నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీల్లో కడప, ప్రొద్దుటూరు ఎంఈఓలు వ్యవహరించిన తీరు వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బదిలీల చట్టం-2025 ప్రకారం ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఒక పాఠశాలలో 40 శాతానికి మించి పోస్టులు కేటాయించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ కడప మరియు ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు చట్టాన్ని బేఖాతాలు చేస్తూ ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఇష్టారాజ్యంగా పోస్టులు కేటాయించారన్నారు. బదిలీల కౌన్సిలింగ్ నందు కడప, ప్రొద్దుటూరు మండలాల పరిధిలో నిబంధనల కంటే ఎక్కువ పోస్టులను ప్రిఫరెన్షియల్ కేటగిరీలో చూపించి జనరల్ కేటగిరిలో ఉన్నవారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. మండల విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు పదిమంది జనరల్ కేటగిరి ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంఈఓ ల నిర్లక్ష్య వైఖరి వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురయ్యారని వారు పేర్కొన్నారు. అధికారులు జరిగిన తప్పును గుర్తించి, కౌన్సిలింగ్ ను రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, తప్పును సరి చేయకుండా అర్థ రాత్రి తర్వాత బదిలీల ప్రక్రియను కొనసాగించారన్నారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేపట్టగా ఉపాధ్యాయులకు జరిగిన నష్టాన్ని సవరించడంతోపాటు, నిర్లక్ష్యానికి, అక్రమాలకు బాధ్యులైన కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లపై తక్షణమే చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖధికారి హామీ ఇచ్చారన్నారు. ఎంఈఓ ల వైఖరిపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమిషనర్ లకు సైతం యుటిఎఫ్ పక్షాన ఫిర్యాదు చేశామన్నారు. బదిలీల కౌన్సిలింగ్ పూర్తయి 20 రోజులు దాటినా ఇంతవరకు ఎంఈఓ లపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తగదన్నారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో కూడా ఇలాంటి సంఘటనలు పునరావృత్తమయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, బదిలీల చట్టాన్ని ఉల్లంఘించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 10వ తరగతి పరీక్షల, మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పారితోషికాన్ని చెల్లించకుండా కాలయాపన చేయడం తగదన్నారు. పరీక్షలు, మూల్యాంకనం పూర్తయి మూడు మాసాలు కావస్తున్నా చెల్లింపులు చేపట్టకపోవడం తగదన్నారు. తక్షణమే పరీక్షల, మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లింపులకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ రెండు డిమాండ్లపై జూలై 9వ తేది డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.

## పేద విద్యార్థులకు వరం.. మహా గురుకులం..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తోకలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకుల విద్యాలయంలో తరగతుల ప్రారంభోత్సవం**

బ్రహ్మంగారిమఠం నాణ్యమైన విద్య, అధునాతన వసతులతో రూపుదిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ (బాలుర) మహా గురుకులం విద్యాలయం.. పేద విద్యార్థుల పాలిట వరం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభివర్ణించారు. బుధవారం బి.మఠం మండలంలో నూతనంగా ఏర్పాటైన డా.బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో ఆకాడమిక్ భవనాల్లో తరగతులు, వసతి గృహ భవనాల జిల్లా కలెక్టర్ డి.. శ్రీధర్ చెరుకూరి, మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా ఎస్పీ ఈజీ.అశోక్ కుమార్ లతో కలిసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు వచ్చిందన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో.. ఈ విద్యా సంవత్సరానికి గాను 640 మంది విద్యార్థులతో అడ్మిషన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో.. చేరేందుకు అర్హులైయిన పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈరోజు భారత దేశం ఆర్థిక అభివృద్ధిలో 4వ స్థానంలో నిలుచుందంటే.. అందుకు కారణం మన విద్య వ్యవస్థపై మన ప్రభుత్వాలు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వల్లనే అన్నారు. మన పూర్వీక మహా ఋషులు అవలంభించిన ఒక విలువలతో కూడిన విద్య వ్యవస్థ మన దేశంలో ఇప్పటికీ కొనసాగుతోందని.. అలాంటి విద్యా వ్యవస్థే.. ఈ గురుకుల విద్యాలయ వ్యవస్థ అన్నారు. సమాజంలో పిల్లలకు అద్భుతమైన విద్యను అందించడమే.. ఒక గొప్ప నాయకుడి నిజమైన బాధ్యత అన్నారు. ఎక్కువగా రాజాకీయ నాయకులు తమ ఊర్లలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకే. మొగ్గ చూపుతారన్నారు. అయితే... మైదుకురు ఎమ్మెల్యే మాత్రం మౌలిక వసతులకంటే ముందు విద్యాలయాన్ని నెలకొల్పితే.. ఎంతో మంది విద్యావంతులు, వారి ద్వారా ఎంతో మంది ప్రయోజకులు ఎత్పన్నం అవుతారన్న ఆలోచనతో.. మహా గురుకులం అభివృద్ధికి నిరంతరం శ్రమించారన్నారు. ఆయనతో పాటు ఆర్డీవో, అధికారుల కృషీ ఫలితమే.. ఈ మహా గూరుకులం పరిపూర్ణతకు నిదర్శనం అని ప్రశంసించారు.అందరి సమిష్టి కృషితోనే.. మహా గురుకులం లాంటి ఆదర్శనీయ భవనాలు మన ముందు గొప్ప విద్యాలయాలుగా ఎదుగుతాయన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ఈ మహా గురుకులం జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలను అందిస్తోందని, అలాగే 2027 విద్య సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమమైన ఫలితాలను అందివ్వాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఈ మహా గురుకులం జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయిలో రెపరిప లాడించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.×

ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. 2016 లో ఈ గురుకులం ప్రాజెక్టు నిర్మాణానికి సంబందించి అనుమతులు, టెండర్లు కూడా పూర్తి చేసి.. రూ. 21 కోట్ల వ్యయంతో మహా గురుకులం నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. సంబందిత పనులను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వంలో మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించిందన్నారు.

# సిరిసిల్ల సెస్ మన అందరిదీ మీడియా సమావేశంలో సెస్ చైర్మన్ - చిక్కాల రామారావు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జులై 2 (ప్రజాబలం ప్రతినిధి)**మెరుగైన విద్యుత్ సరఫరాతో "డిస్కం" లా సెస్ పనిచేస్తుంది. దేశంలోనే ఉత్తమ సేవలతో నంబర్ వన్ గా నిలిచిన సంస్థ సిరిసిల్ల సెస్ ఒక పాలక వర్గ సంస్థ కాదు, మన అందరిదీ సంస్థ దేశంలోని ఉత్తమ సేవలతో నంబర్ వన్ గా నిలిచిన సిరిసిల్ల సెస్ అని అన్నారు. బుధవారం సిరిసిల్ల సెస్ సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సెస్ అభివృద్ధి కార్యక్రమాలపై సెస్ చైర్మన్ చిక్కాల రామారావు వివరాలు అందించారు. దేశంలోని ఆరు రాష్ట్రాలలో ఉన్న విద్యుత్ సరఫరా సహకార సంఘాలలో కెల్లా తెలంగాణలోని ఏకైక సిరిసిల్ల సెస్ ఎన్పీడీసీఎల్ కంటే 100 శాతం నాణ్యమైన విద్యుత్తుతో మెరుగైన సేవలు అందిస్తున్నది. 2023 జనవరి 10వ తేదీన తమ పాలకవర్గం బాధ్యతలు చేపట్టగా అప్పటికి కేవలం 14 కోట్ల విద్యుత్ డిమాండ్ మాత్రమే ఉండగా దానిని 22 కోట్ల మేరకు పెంచామన్నారు. అలాగే రెవెన్యూ వసూలు రూ. 18 కోట్లకు తీసుకవచ్చామన్నారు. అయినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో ముందుకు వెళ్లాల్సి ఉందని, వినియోగదారులు కోరిన విధంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి కొత్త ట్రాన్స్ఫార్మర్లు, కండక్టర్లు, పోల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. లైన్ లాస్ తగ్గించడానికి చర్యలు చేపట్టామని, వినియోగదారులకు ఇబ్బందులు తొలగించడానికి ఈ కార్యక్రమాలు ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రతి కొనుగోలు ఈ టెండర్ ద్వారానే చేపడుతున్నామని, ఇందులో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పోయిందన్నారు. వేములవాడ పరిధిలో మల్లారం, కొండగట్టు, నిమ్మ పెల్లి, సిరిసిల్ల మొదలైన నాలుగు వైపుల నుండి లైన్లు వేసి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు. సిరిసిల్ల పట్టణంలో టెక్స్టైల్ పరిశ్రమల కారణంగా విద్యుత్తు డిమాండ్ అధికంగా పెరిగిందని ఇందుకోసం ఎన్పీడీసీఎల్ కు పట్టణంలో సుభాష్ నగర్, శాంతినగర్, కొత్త బైపాస్ వద్ద మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామన్నారు. వీటికి మరో 132 కెవి సబ్ స్టేషన్ కూడా అవసరమన్నారు. ఇది మంజూరు అయితే సిరిసిల్ల పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండబోతున్నారు. సిరిసిల్లలో రెండు సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని, తగిన భూమి కోసం ప్రభుత్వం వద్ద ప్రయత్నాలు కొనసాగిస్తున్నామన్నారు. రెవెన్యూ శాఖ భూమి ఇస్తే నాలుగు నెలల్లో సబ్ స్టేషన్ ఏర్పాటు అవుతుందన్నారు. గతంలో 36 సబ్ స్టేషన్ లు మాత్రమే ఉండగా పదేళ్లలో 85 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. తమ పాలకవర్గ హయాంలో ఇల్లంతకుంట మండలం గాలి పెల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయిందని, అది ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో వేములవాడ ప్రాంతానికి ఎనిమిది సబ్ స్టేషన్లు మంజూరి అయినట్టు తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గానికి ఇల్లంతకుంట మండలం తో కలిపి 16 సబ్ స్టేషన్లు అవసరం ఉన్నదని, వీటి అవసరం కోసం స్థానిక శాసనసభ్యులు కేటీఆర్, ఇన్చార్జిల సహకారంతో ప్రభుత్వం వద్ద ప్రయత్నాలు సాగిస్తామన్నారు. రుద్రంగిలో 132 కెవి సబ్ స్టేషన్ కు సాంకేతిక మంజూరు లభించిందన్నారు. ప్రస్తుతం సెస్ సంస్థకు 132 కెవి సబ్ స్టేషన్లు ఎనిమిది అవసరం ఉండగా కేవలం ఆరు మాత్రమే ఉన్నాయన్నారు. నేతన్నల అభివృద్ధి కోసం వారిలో ఒకడినై కాటేజ్ ఇండస్ట్రీ కింద పది హెచ్ ఫీ లకే విద్యుత్ సరఫరా పరిమితి ఉండగా దానిని 25 హెచ్ పీ లకు పెంచుతూ ఆర్ ఈ సి ద్వారా కృషి చేశామన్నారు. పవర్లూమ్ రంగానికి, ఎస్ఎస్ఐ యూనిట్లకు అన్ని విధాల అండగా ఉంటానని, నేతన్నలకు తాను వ్యతిరేకం కాదని వీరిలో ఒకడిగా ఉంటూ వీరి కోసం కడదాకా శ్రమిస్తానని, పరిశ్రమకు అండగా ఉంటానని చైర్మన్ చుక్కాల రామారావు వెల్లడించారు. పదవి విరమణ పొందిన సెస్ ఉద్యోగులకు ఆర్ఈసి సర్క్యులర్ జారీ మేరకు వారికి మెడికల్ రియంబర్స్మెంట్ ఇవ్వలేకపోయామని, అది ఆగిపోవడంలో మా ప్రమేయం లేదన్నారు. ఇందులో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేదన్నారు. ఈ సంస్థ మన అందరిదని, తమ పాలకవర్గంపై అందరూ సహకరిస్తేనే సంస్థ ముందుకు సాగుతుందన్నారు. దీనిని కాపాడుకునే బాధ్యత ఉద్యోగులతో పాటు అందరిపై ఉందన్నారు. తాము విద్యుత్తును కొనుగోలు చేసి వినియోగదారులకు సరఫరా చేస్తామని, ఇందులో రెవెన్యూ వసూలు బాగుంటేనే సంస్థ మనుగడ సాగుతుందన్నారు. ఉత్తమ సేవల కోసం గత రెండున్నర సంవత్సరాలుగా మంచి నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్ డిమాండ్ 35 కోట్లు సాధించాలని ఇందులో 30 కోట్ల మేర వసూళ్లు రాబట్టాలని ఆకాంక్షతో సాగుతున్నామన్నారు. ఒక గ్రామానికి ఒక హెల్పర్ ఉండాల్సింది కాగా నాలుగు గ్రామాలకు ఒక హెల్పర్ తో సేవలు అందిస్తున్నామన్నారు. ఏఈలు, హెల్పర్లు తగినంత మంది లేరని, తాము తమ పదవి కాలంలో ఎవరిని నియామకాలు చేయలేదన్నారు. అది తమ పరిధిలో లేదన్నారు. 150 మంది హెల్పర్లలో 40 మంది మేరకు అనారోగ్యాలు, కేసులు, ఇతరత్రా కారణాలవల్ల కేవలం 100 మంది మాత్రమే పనిచేస్తున్నారని, ఇందువల్లే ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. సంస్థ పై ఆర్థిక భారం పడకుండా ఉండడానికి ఎండి, ఏడీలను డిప్యూటేషన్ లపై తెచ్చుకున్నారన్నారు. సంస్థ ఉద్యోగులు మారాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం కోసం అభివృద్ధిలో పాలు పంచుకోవాలని, ఆ మార్పు దిశగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్లు దార్నం లక్ష్మీనారాయణ, వరుస కృష్ణహరి, రేగులపాటి హరిచరణ్ రావు, గౌరినేని నారాయణరావు, పొన్నాల శ్రీనివాసరావు , నందుపట్ల అంజిరెడ్డి, ఆకుల గంగారం, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండను అభివృద్ధి పథంలో పయనింపజేస్తా..

## పథకాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయండి

## జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్







నల్గొండ జిల్లా మంత్రులు, ఎంపీలు ,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నల్గొండ జిల్లాను ముందుకు తీసుకు వెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వ్యవసాయ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని, ప్రతిరోజు రైతులకు సంబంధించిన అంశాలపై మండల స్థాయి అధికారులతో జిల్లా అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రైతు భరోసా, రైతు బీమా, ఎరువులు, విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి నిలపాలని చెప్పారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, అలాకాకుండా తమ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతు భరోసా వంటి ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు శాసనసభ్యుల విజ్ఞప్తుల మేరకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి పక్షం రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాడ ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అప్పటివరకు రేషన్ కార్డుల కై వచ్చిన దరఖాస్తులన్నింటిని ఈనెల 13 లోగా పరిశీలించి అర్హులైన వారందరినీ ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని,జిల్లా ప్రజాప్రతినిధులు ,అధికారులు అందరూ కలిసి ఉమ్మడి జిల్లాను ఒక స్థాయికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రాజక్టు లన్నింటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ప్రాజెక్టుల భూసేకరణ పై శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి నిలపాలని కోరారు. ఎస్ఎల్బీసీ పనుల పునః ప్రారంభానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, భారత సైన్యం లో పనిచేసిన అధికారులను డిప్యూటేషన్ పై తీసుకొని ఎలక్ట్రో మాగ్నెటిక్ లీడర్ సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిండి, హెచ్ ఎల్ సి లైనింగ్ , నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ బునియాధిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువలను పూర్తి చేస్తామని అయితే వీటి భూసేకరణను పూర్తి చేసే విషయంపై శాసనసభ్యులు దృష్టి నిలపాలని కోరారు. అధికారులు ఆయా పథకాలకు లబ్ధిదారులు ఎంపికలో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలని, నిజాయితీ, పారదర్శకతతో ప్రజలకు కనిపించేలా పని చేయాలని, నెలలో రెండుసార్లు సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి ద్వారా నల్గొండ జిల్లాకు ఎక్కువ నిధులు తేవడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని 45 కోట్లతో సంగెం బ్రిడ్జికి మంజూరు ఇవ్వడం జరిగిందని, నల్గొండ – మల్లేపల్లి –దేవరకొండ రహదారులను హామ్ రోడ్ కింద మంజూరు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 1200 కోట్ల రూపాయలతో అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు హాం పథకం కింద డబుల్ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని, పంచాయతీరాజ్ రోడ్లను సైతం హామ్ కింద కు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఎల్ బి సి, టన్నెల్ పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ,ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పై ప్రత్యేకంగా రివ్యూ చేస్తామని ,ఇన్చార్జి మినిస్టర్ జిల్లాకు ఎక్కువ సమయం కేటాయించాలని, ప్రాథమిక వైద్యం, విద్య ప్రభుత్వానికి అతి ముఖ్యమైనవని, వీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని , విద్యలో భాగంగా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ పనులను త్వరలోనే ప్రారంభం చేయనున్నామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని, ఎస్డిఎఫ్ కింద ప్రతి ఎమ్మెల్యేలకు తక్షణమే ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని , ఇందుకు సంబంధించి టోకెన్లు రైజ్ చేయాలని ఎమ్మెల్యేలతో కోరారు. ఎనిమిది నెలల్లో నల్గొండ కలెక్టరేట్లో చేపట్టిన అదనపు బ్లాకు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. రాచకాలవల గుర్రపుడెక్కలతో నిండిపోయిందని, ఈ కాల్వ పై సమన్వయ లోపం ఉందని, అలాగే నిర్వహణకు నిధులు లేవని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చమల కిరణ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు

నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ చిత్రియాల్, రాములోరి బండ లిఫ్ట్ ల గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాళేశ్వరం 15వ ప్యాకేజీ 8 కిలోమీటర్ల కాలువ తవ్వితే 20 చెరువులకు నీరు వస్తుందని, అందువల్ల కొత్త డి పి ఆర్ కు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే రుణమాఫీకి సంబంధించి ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతాలు ఉన్న రైతులకు ఐఎఫ్ఎస్ సి కోడ్ సమస్య వల్ల నిధులు వెనక్కి వెళ్ళాయని, ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. బస్వాపూర్ పునరావస కేంద్రానికి నిధులు ఇవ్వాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరగా, నిధులు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టు ట్రాన్స్కో బిల్లులను మంజూరు చేయాలని, గుర్రంపోడు బస్టాండు ఏర్పాటు విషయమై ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ 20 ఫీట్లు వెనక్కి జరపాలని, డొంకతండ, బోయ గూడెం గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల స్వీకరించిన దరఖాస్తులు కనిపించడం లేదని, వెబ్సైట్ ను మరోసారి ఓపెన్ చేయించి ప్రజల నుండి మరోసారి దరఖాస్తులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కోరారు .

# సినీ పక్కీలోగంధం చెక్కల స్మగ్లింగ్

చేవెళ్ల చేవెళ్ల మండల పరిధి లోని బస్తేపూర్ గ్రామ శివారులో పక్క సమాచారంతో మాదాపూర్ యస్ఓటీ మరియు చేవెళ్ల పోలీసుల ఆధ్వర్యంలో మహారాష్ట్ర లోని హంట్వాడి గ్రామం, సంగ్లి జిల్లా మహారాష్ట్ర నుంచి రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామంలోనీ ఆంధ్ర ఫర్ప్యూమ్ ఫ్యాక్టరీకి 1000 కిలోల శ్రీగంధం (తెల్ల గంధం) వీటి విలువ సుమారు 30 నుంచి 35 లక్షల రూపాయలు ఉంటుందని చేవెళ్ల ఏసిపి కిషన్ తెలిపారు. గంధం చెక్కలను తరలిస్తున్న ఓఊ25ంఏ3689 ఆఅఓ ను పట్టుకోవడం జరిగింది అందులో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు డ్రైవర్ అబ్దుల్ అజీజ్, సూపర్వైజర్ సోహెబ్, మరియు రైతు విజయ్ హనుమంత్ మానె అదుపులోకి తీసుకున్నారు మిగతా ఇద్దరు ఫ్యాక్టరీ ఓనర్ అబ్దుల్ కుర్వి మరియు మేనేజర్ సిద్దిక్ పరారీలో ఉన్నారు.పట్టుకున్న వారిని రిమాండ్ కు తరలించారని మిగతా వారి గురించి గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ ఆపరేషన్ లో మాదాపూర్ ఎస్ఓటీ సీఐ సంజయ్, ఎస్ఐ లు సతీష్, అజయ్ మరియు సిబ్బంది మరియు రవి కుమార్ ఫారెస్ట్ అధికారి, మరియు చేవెళ్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షంలో జర్నలిస్టుల దీక్షలు సంతకాల సేకరణ,

## 8 వ రోజుకు చెరుకొన్న దీక్షలు,

## పాలకులు పట్టించుకోకపోతే దీక్షల ఉదృతం,

## టీడబ్ల జెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ,






వనపర్తి (జులై 2) పాలకుల నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులకు శాపంగా మారడంతో బుధవారం 8 వ రోజు దీక్షలను వర్షంలో చేస్తూ ప్రజలతో సంతకాల సేకరణ చేస్తున్నామని టీడబ్లుజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష అన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకపోతే దీక్షలను ఉదృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని గత 8 రోజులుగా కొల్లాపూర్ లోని జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ రిలే నిరాహర దీక్షలు చేస్తున్న టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు యస్. రామచంద్రయ్య, తాలూకా కన్వీనర్ జలకం మద్దిలేటి, జిల్లా నాయకులు యస్.పి. మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ,బి. కురుమయ్య, సిపి నాయుడు, కారంగి గోవిందు, రమణా జి రావు, పేరుమల్ల స్వామి, మల్లేష్, పరుశురాం, తరుణ్, జల్లాపూర్ సురేందర్, కేశవులు తదితరులు పాల్గొన్నారు. %ళి3:40 జూఎ, 2/7/2025ఠి ఝఆెశీఅఋ ఖతీఅంప్త్రఋ ాఫ్ఋఋతీప్త్రు%: కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నా కూడా పాలకులకు ప్రజాప్రతినిధులకు కనువిప్పు కలుగలేదు.ముఖ్యంగా బుధవారం చేపట్టిన దీక్ష వర్షంలో చెప్పట్టడంతో పలువురి హృదయాలను శోకసముద్రంలో ముత్తేచ్చి%శీ%దని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ విచారాన్ని వ్యక్తపరిచారు.జర్నలిస్టుల జీవితాలు రోజు రోజుకు అగమ్య గొచరంగా మారడం,సొంత ఇళ్లు లేక అద్దె ఇంటి కిరాయి కట్టుకొలేని పరిస్థితిలో ఉన్న జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా మారిందని ఆయన విచారాన్ని వ్యక్త పరిచారు.గత ఎనిమిది రోజులుగా దీక్షలు చేస్తున్నా మంత్రి జూపల్లి కృష్ణారావు పట్టించు కోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేంతవరకు రిలే నిరాహార దీక్షలను ఇలాగే కొనసాగిస్తామని,వర్షాలు,కుంబ వర్షాలు చివరకు పిడుగులు పడిన కూడా ఇండ్లు, ఇండ్ల స్థలాలు వచ్చే వరకు దీక్షలను కొనసాగిస్తామని ఆయన అన్నారు.కొల్లాపూర్ లో జర్నలిస్టుల సమస్య ఈ రోజు ది కాదని మూడు దశాబ్దాలకు పైగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలపై ఆశ చూపడం వంటివి కొనసాగుతున్నాయని తాటికొండ కృష్ణ ఆవేదన తెలిపారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు పాలకులు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు.రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తలుచుకుంటే ఒక రోజులో కొల్లాపూర్ నియోజక వర్గం లోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేయొచ్చని అయినా మంత్రులు జూపల్లి కృష్ణారావు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయకుండా పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు.ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని జర్నలిస్టులకు, అలాగే కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కోడేరు, పానగల్, పెద్దకొత్తపల్లి , వీపనగండ్ల, పెంట్లవెల్లి మండలాలలోని జర్నలిస్టుల కు ఇండ్ల నిర్మాణ స్థలాలను మంజూరు చేస్తూ, చిన్నంబావి మండల కేంద్రం లో అసంపూర్తి గా ఉన్న జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని జర్నలిస్టులు మంత్రి జూపల్లి కృష్ణారావు ను డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావును, ప్రభుత్వ అధికారులను ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజక వర్గము లోని వివిధ మండలాల జర్నలిస్తులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతర తేదీల ప్రకటన పట్ల మంత్రి సీతక్క హర్షం

## పూజారుల సంఘానికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి



పూజారుల (వడ్డెలు) సంఘం
శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం
శ్రీ సమ్మక్క - సారలమ్మ (తాడ్వాయి) మండలం,
ములుగు జిల్లా, తెలంగాణ రాష్ట్రం,
రిజిష్టర్ నెం : 22

సిద్ధబోయిన జగ్గారావు
అధ్యక్షులు
(పూజారుల సంఘం)
సెల్ : 94410 02258

చందా గోపాల్‌రావు
కార్యదర్శి
(పూజారుల సంఘం)
సెల్ : 94947 52076

తేది : 01-07-2025

శ్రీయుత కార్యనిర్వహణాధికారి,
శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర,
మేడారం గ్రా., ఎస్.ఎస్.తాడ్వాయి మం॥,
ములుగు జిల్లా గారికి.

అర్యా!

విషయము:- శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం - 2026 జాతర తేదీలు నిర్ణయించిన విషయము గురించి.

-o-

పై విషయములో తమతో మనవి చేయునది ఏమనగా, శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం గ్రామము, ఎస్.ఎస్. తాడ్వాయి మం॥, ములుగు జిల్లా యొక్క జాతర తేదీలను ఈ క్రింద తెలిపినదాని ప్రకారంగా నిర్ణయించడం జరిగినది.

| | | |
|---|---|---|
| 28-01-2026 | బుధవారము | : సాయంత్రం 6 గం॥ లకు శ్రీ సారలమ్మ అమ్మవారు గద్దెకు వచ్చుట మరియు శ్రీ గోవింద రాజు, పగిడిద్ద రాజులు గద్దెలకు వచ్చుట |
| 29-01-2026 | గురువారము | : సాయంత్రం 6 గం॥ లకు శ్రీ సమ్మక్క అమ్మవారు గద్దెకు వచ్చుట |
| 30-01-2026 | శుక్రవారము | : మొక్కుబడులు సమర్పించుకొనుట |
| 31-01-2026 | శనివారము | : సాయంత్రం 6 గం॥లకు తిరిగి శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లు మరియు శ్రీ గోవింద రాజు, పగిడిద్ద రాజులు, వనప్రవేశం చేయుట. |

పై విధముగా పూజారుల సంఘం అందరం కలిసి నిర్ణయించడం జరిగినది. అట్టి ప్రతి ఇందువెంట జతచేయుచున్నాము.

తమ విధేయులు
(సిద్ధబోయిన జగ్గారావు)
పూజారి సంఘం అధ్యక్షులు
శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూలై 2 :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం మహా జాతర తేదీలను పూజారుల సంఘం అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తేదిలను ప్రకటించిన పూజారుల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. కోట్ల మంది భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగ కుండా విస్తృ త ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రి సీతక్క ప్రకటించారు. ఇప్పుడు మహజాతర తేదీలను ప్రకటించడంతో పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రూ.110 కోట్లతో మేడారం లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుంది. 28న సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలకు వస్తారు. 29న సమ్మక్క తల్లి చిలకలగుట్ట నుంచి గద్దెలకు చేరుకుంటారు. 30న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. 31న సాయంత్రం 6 గంటలకు అమ్మవార్ల వనప్రవేశం తో జాతర ముగుస్తుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారంలో జరిగే మహా జాతర ఏర్పాట్లను మంత్రి సీతక్క పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో సమీక్షలు నిర్వహిస్తూ పనులను పరుగులు పెట్టిస్తున్నారు. మేడారంలో శాశ్వత అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో తెలిపారు.

## జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో శాకాంబరి ఉత్సవాలు..

ఆషాఢ మాసం సందర్భంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయంలో శాకాంబరి ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆలయాన్ని అధికారులు క్వింటాళ్ల కొద్ది కూరగాయలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మూడు రోజుల పాటు శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. నగర నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేశారు.

# మణికొండలో వృధా ఖర్చులు తగ్గించండి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 జూలై 2025**మణికొండ మున్సిపాలిటీ ద్వారా ల్యాంకో హిల్స్ మొదలుకొని లక్ష్మీ నగర్, అంజలీ గార్డెన్ వరకు 2022 లో రోడ్డు వేయడం జరిగినది. గత అసెంబ్లీ ఎన్నికల సమయం 2023 లో టీమ్స్ ఫోర్ ప్రాజెక్ట్ వారి స్వలాభం కొరకు మణికొండ మున్సిపాలిటీ ల్యాంకో హిల్స్ దాటిన తరువాత లక్ష్మీ నగర్ మొదలుకొని అంజలీ గార్డెన్ వరకు రహదారి మధ్యలో డ్రైనేజ్ పెద్దలైన్ వేయడం కొరకు వారు రోడ్డును త్రవ్వడం చేసిన నిర్వాకం వలన ప్రజా ధనం దుర్వినియోగం జరిగినది. పై పెచ్చు నాలుగైదు పర్యాయాలు రోడ్డు కృంగి పోవడం ప్రజలు ఇబ్బందుల పాలవడం దరిమిలా మున్సిపాలిటీ అధికారులు అందుకు తగ్గట్టు తూతూ మంత్రంగా నాసిరకంగా మరమ్మత్తులు చేయడం మినహా అందుకు సంబంధించిన టీమ్స్ ఫోర్ ప్రాజెక్ట్ వారి వద్ద నుండి ఎలాంటి నష్ట పరిహారం వసూలు చేయక పోవడం ఘనత వహించిన అప్పటి మున్సిపాలిటీ ప్రజా పరి పాలకుల సభ (కౌన్సిల్) నిర్వాక ఫలితం అని స్థానికులు వాపోయారు. సంఘటితంగా భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు బుధవారం రోజున స్థానిక సమస్యలు తెలుసు కొవడానికి తిరగడం జరిగినది. ఇచ్చట ఇండ్ల మధ్యలో పర్యా వరణ పరిరక్షణకు విరుద్ధంగా రెడీ మిక్స్ కాంక్రేట్ ప్లాంట్ నడుపుతు అందుకు సంబంధించిన వాహనాలు తిరగడంలో కూడా రోడ్డు ధ్వంస మౌతున్నదని ఇట్టి విషయమై స్థానికులకు భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ మద్దతుగా ఉంటుందని తెలిపారు. ప్రజా పరిపాలన సమయం ముగిసిన ప్రస్తుత తరుణంలో 60 లక్షల బడ్జెట్ తో రోడ్డును వేయడానికి పూనుకోవడం, ఇందు మూలంగా ప్రజా ధనం దుర్వినియోగం పరచడమని తెలియ పరుస్తూ కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి చర్యలు తీసుకోవాలని మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, భానుచందర్, మహమ్మద్ ఆరిఫ్, సుమ నళిని, షేక్ ఆరీఫ్, శ్యామలేట్ రేఖ తదితరులు డిమాండ్ చేస్తున్నారు.



# ఆధునిక పద్ధతిలో పసుపు సాగుకు రైతుల ఆదరణ

## రైజ్డ్ బెడ్ పద్ధతి, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అధిక దిగుబడి.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 2(ప్రజాబలం)**వికారాబాద్ జిల్లా:వికారాబాద్/జిల్లాలో పసుపు సాగు వ్యవసాయంలో నూతన మార్గాలు సృష్టిస్తోంది. రైతులు సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా ఇప్పుడు రైజ్డ్ బెడ్ పద్ధతిలో డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ ద్వారా పసుపు సాగు చేపడుతున్నారు,ఈ పద్ధతిలో నేలను మడత పెట్టి, తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించవచ్చు. నీటి వినియోగం గణనీయంగా తగ్గడంతోపాటు, తేమ నిలుపుదల, కలుపు మొక్కల నియంత్రణ సాధ్యమవుతోంది.

ఈ పద్ధతిలో సాగుచేసే లాభాలు:

నీటి వినియోగం 40–50% వరకు తగ్గిస్తుంది

నాణ్యమైన దిగుబడి సాధన

కార్మిక వ్యయాన్ని తగ్గిస్తుంది

క్రిమి, తెగుళ్ల ప్రభావం తక్కువ

భూసారాన్ని మెరుగుపరుస్తుంది

రైతులకు ప్రోత్సాహంగా ప్రతి ఎకరాకు ?16,000/– సబ్సిడీ ప్రభుత్వం అందిస్తోంది. ఈ పథకానికి దరఖాస్తు చేయాలంటే, రైతులు పట్టాదార్ పాస్‌బుక్ నకలు, ఆధార్ కార్డు నకలు, బ్యాంకు ఖాతా నకలు సమర్పించాల్సి ఉంటుంది. అదేవిధంగా, సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారితో పంట బుకింగ్ చేయడం తప్పనిసరి.తెగుళ్లు, పురుగులు మరియు నివారణ పద్ధతులు,పసుపు సాగులో ముఖ్యంగా ఎదురయ్యే సమస్యలు,గాలి తెగులు,ఆకుపై చారలు, మచ్చలు ఏర్పడుతాయి,నివారణ: మాంకోజెబ్,2.5 గ్రాములు/లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి,మూలపు కుళ్లు వేర్లు కుళ్లిపోవడం వల్ల మొక్కలు ఎండిపోతాయి,నివారణ:ట్రైకోడర్మా కల్చర్‌ను మట్టిలో కలపాలి. నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలి,షూట్ బోరర్ పురుగు: ముల్లు గొట్టాల్లో ఉండి, మొక్క పెంపునకు అడ్డుగడుతుంది,నివారణ: క్లోరాపైరిఫాస్,2 మి.లీ/లీటరు నీటితో పిచికారీ చేయాలి,ఎరుపు సాసరు పురుగు: ఆకులు కొరికే పురుగు,నివారణ: నిమ్ ఆయిల్ ,5 మి.లీ/లీటరుతో లేదా బయోపెస్టిసైడ్‌లతో పిచికారీ చేయవచ్చు,ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి,ఎం.ఆ.సత్తార్ మాట్లాడుతూ రైతులు ఆధునిక పద్ధతులను స్వీకరిస్తే దిగుబడి పెరుగుతుందని, మార్కెట్లో నాణ్యమైన పసుపు ధర పొందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి ఎకరాకు రూ.16,000/– సబ్సిడీని అందిస్తోంది. రైతులు అవసరమైన పత్రాలను సమర్పించి వెంటనే దరఖాస్తు చేయాలి అని ఆమె సూచించారు.

# సింగూరు ప్రాజెక్టులోకి స్వల్ప వరద



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జులై 02 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా : ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టుకు, స్వల్ప వరద వచ్చి చేరుతుంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం,29.917, టీఎంసీలు కాగా గడిచిన రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి, వరద వచ్చి చేరుతుంది, ఈరోజు బుధవారం ఇన్ ఫ్లో 1560, క్యూసెక్కులు కాగా, అవుట్ ఫ్లో 540, క్యూసెక్కులుగా ఉందని ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిలువ,19.219, టీఎంసీలుగా,ఉందని, వరద ఇలాగే కొనసాగితే ప్రాజెక్టులోకి మరింత నీరు వచ్చి చేరే అవకాశం ఉందని, ప్రస్తుతం ప్రాజెక్టులోనుండి హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కి, 80, క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 70, క్యూసెక్కులు, ఎవపోరేషన్ 390, క్యూసెక్కులు, కాగా ప్రాజెక్టులోకి మరింత వరద వచ్చి చేరే అవకాశం ఉందని ప్రాజెక్టు అధికారులు మహిపాల్ రెడ్డి, తెలిపారు.....

# వర్షాకాలం నేపథ్యంలో సంసిద్ధంగా ఉన్న జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ( డి ఆర్ ఎఫ్ ) బృందం.

**ఇద్దరు ఎస్ఐ స్థాయి అధికారులతో సహా 10 మంది సిబ్బందితో పటిష్టంగా డి ఆర్ ఎఫ్ బృందం.**

**వరదలు, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల, పకృతి వైపరీత్యాల సమయంలో తక్షణమే స్పందించేందుకు డి ఆర్ ఎఫ్ బృందం.**

**జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.**






**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వర్షాకాలం దృష్ట్యా భారీ వర్షాలు, వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా 12 మందితో కూడిన జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ( డి ఆర్ ఎఫ్ ) బృందం 24/7 అందుబాటులో ఉండి తక్షణ సహాయక చర్యలు చేపడుతుందని ల్లా ఎస్పీ తెలిపారు.

వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి గ్రామంలో గల చెరువులో భారీ వర్షాలు, వరదలు, పకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి ఎలాంటి చర్యలు చేపట్టాలని అంశాలపై ఇస్తున్న శిక్షణలో పాల్గొన్న డిఆర్ఎఫ్ బృంద సభ్యులతో కలిసి బోటు నందు ప్రయాణించి డి ఆర్ ఎఫ్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చి అత్యవసర సమయంలో వెంటనే స్పందించేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా జిల్లా ప్రజల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల దృష్ట్యా వరదలు, పకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే స్పందించేందుకు జిల్లా పోలీసులతో పాటుగా అందుబాటులో జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ( డి ఆర్ ఎఫ్ ) బృందం జిల్లా డి ఆర్ ఎఫ్ బృందం వద్ద రెస్క్యూ బోటు, మోటార్ మిషన్, మెడికల్ స్ట్రక్చర్, లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్స్, వుడ్ కట్టర్స్ మిషన్ లాంటి ఆధునిక పరికరాలతో ప్రజలకు ఆపత్కాల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా 24/7 జిల్లా పోలీసు యంత్రాంగం, డి ఆర్ ఎఫ్ బృందం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు, డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందిస్తే తక్షణమే సహాయక చర్యలు చేపడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆర్ ఐ లు రమేష్, యాదగిరి, ఆర్ఎస్ఐలు శ్రావణ్ యాదవ్, సాయి కిరణ్, రాజు, ఎస్సై ఎల్ల గౌడ్, డి ఆర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

## విద్యాలయాలలో విద్యార్థులకు సరైన బోధన అందించాలి.






**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి, ( ప్రజాబలం),** విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ సమీపంలోని కేంద్రీయ విద్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కేంద్రీయ విద్యాలయంలోని ప్రతి తరగతి గదిని తిరిగి పరిశీలించి, 9వ తరగతి విద్యార్థులకు సంస్కృతం, హిందీ పాఠాలు చదివించారు. ఇందులో కొంతమంది విద్యార్థులు సంస్కృత పాఠాలను చదివ లేకపోవడం ఆయన గమనించారు.

పదవ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో లెక్కలు ఇచ్చి వారితో చేపించారు. ఏడవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, ఎనిమిదవ తరగతి విద్యార్థులకు సోషల్ సైన్స్ బోధించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు.

కేంద్రీయ విద్యాలయంలో విద్యాబోధన దేశం మొత్తం ఒకే విధంగా ఉంటుందని పోటీ పరీక్షలకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరవుతున్నందున ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు అత్యున్నతమైన విద్యాభ్యాసం చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పిల్లలకు సరియైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వింటే కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ శేష ప్రసాద్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఏండ్లు గడుస్తున్న తీరని సహారా వివాదం.

## నేటికీ స్పందించని సంబంధిత అధికారులు.

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల ప్రజలు మా డబ్బులు వచ్చేది ఎప్పుడు, మా బాధలు తీరేది ఎప్పుడు అని ఎదురుచూస్తున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డిపేట మండలం లోని పలు గ్రామాల ప్రజలు సహారా ఇండియా పరివార్ లో బాండ్ల రూపంలో 10 రకాల స్కీముల రూపంలో ప్రజలు కూలి నాలి చేసి, రూపాయి, రూపాయి దాచుకున్న డబ్బులు సహారా ఇండియా పరివార్ లో ఏజెంట్ల సహకారంతో డబ్బులు చెల్లించినారు. అట్టి బాండ్ల కాలపరిమితి ముగిసినప్పటికీ ప్రజలు చెల్లించిన డబ్బులు నేటికి వారికి రావడం లేదు. సహారా ఇండియా పరివార్ కంపెనీ ఇచ్చిన బాండ్లు తీసుకొని వెళ్లి ఏజెంట్లకు చూపించగా, మా చేతిలో ఏమీ లేదు అని ఏజెంట్లు చెప్తున్నారని, మరి ఎక్కడికి వెళ్తే మా డబ్బులు మాకు వస్తాయని అడగగా సెంట్రల్ గవర్నమెంట్ ఒక లింకు ద్వారా డబ్బులు మీ అకౌంట్ లో పడతాయని చెప్తున్నారని, అది కూడా అప్లై చేశామని చెప్పగా 2022 లోపు గడువు తీరిన బాండ్లైన, పాసుబుక్ అయిన అప్లై చేసుకోవాలని, అప్లై చేసిన ఇంతవరకు అకౌంట్ లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని బాధితులు లబోదిబోమంటున్నారు. బాధిత కుటుంబ సభ్యులు సిరిసిల్ల సహకార బ్యాంకుకు వెళ్లి సంప్రదించగా మీరు చెల్లించిన డబ్బులు వస్తాయి అమ్మ, మీ డబ్బులు వడ్డీతో సహా వస్తాయి అమ్మ, ఎక్కడికి డబ్బులు వెళ్ళవు అని చెప్తున్నప్పటికీ, ఎప్పటికీ వస్తాయో తెలియని అయోమయ పరిస్థితిలో బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి, బొప్పాపూర్, నారాయణపూర్ చుట్టుపక్కల గ్రామాలలో దాదాపు రెండు కోట్ల విలువచేసే బాండ్లు, పాసుబుక్కులు ఉంటాయని ఒక అంచనా. సంవత్సరాలు గడుస్తున్న స్పందించని అధికారులు. దీనికి సంబంధించిన అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని సహారా ఇండియా పరివార్ లో డబ్బులు చెల్లించిన బాధితులు అందరికీ న్యాయం చేయాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నారు.

# వేములవాడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్ ఆది శ్రీనివాస్.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో 24, 25, 26, 27 వార్డులలో పలు సిసి రోడ్లు, సైడ్ డ్రైన్, పలు అభివృద్ధి పనులకు ముఖ్య అతిథి హాజరై శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత పది సంవత్సరాలలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పడావు పడ్డ పనులను ప్రస్తుతం పూర్తి చేస్తున్నామన్నారు. వేములవాడ పట్టణంలోని వివిధ వార్డులలో పేరుకుపోయిన పలు సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నామన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదలకు దేశంలో ఏ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. రైతన్నల, నేతన్నల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నిన్నటి రోజున గతంలో రైతులకు రుణమాఫీ చేసిన విధంగా నేతన్నలకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. చేనేత కార్మికులు తీసుకున్న రుణాలు మాఫీ చేశామని తెలిపారు. వేములవాడ పట్టణం చేనేతకు ఒక క్లస్టర్ గా ఉంది అన్నారు. నేతన్నలు సుదీర్ఘకాలంగా ఎదురుచూసిన యారాన్ డిపో వేములవాడలో మంజూరు చేయడం జరిగింది అన్నారు. 90 శాతం సబ్సిడీపై యారాన్ పంపిణీ చేస్తున్నమన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం నేతన్నలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా చేస్తుందన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి, రోడ్ల వెడల్పు చేస్తున్నామన్నారు. మూల వాగులో, గుడి చెరువులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజలు అందించే సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతామన్నారు. గతంలో ముఖ్యమంత్రి 8 మంది మంత్రుల సమక్షంలో 1000 కోట్లతో వేములవాడ పట్టణములు అనే అభివృద్ధి పనులకు స్థాపన చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎన్నికల అప్పుడు చెప్పిన విధంగా మీ మధ్యలో ఉంటున్నాను అన్నారు. రాఘవ రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు అండగా నిలవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కుల వృత్తుల పునర్జీవనానికి ఆర్థిక కార్పోరేషన్ లతో ప్రభుత్వం చేయూతనందించాలి.

**ఉపాధి లేక గల్ఫ్ దేశాలకు వలసలు.**

**కార్పొరేషన్ ఏర్పాటు, నిధుల కేటాయింపు అవసరం.**

**రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి.**

**బీసీ సాధికారిత సంఘమ అధ్యక్షులు పొలాస నరేందర్.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, ఈ బీసీ వర్గాల కుల చేతివృత్తులు రోజురోజుకు కనుమరుగవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ వృత్తుల పునర్జీవనానికి చేయూత అందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ కోరారు. పారిశ్రామికవేత్తలు, ధనిక వర్గాలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి, ఆధునిక మిషనరీల ద్వారా వస్తువులను ఉత్పత్తి చేసి, షోరూంలో ద్వారా వాటిని విక్రయిస్తున్న నేపథ్యంలో, సామాన్య బడుగు వర్గాల చెందిన కులవృత్తులు వాటితో పోటీ పడలేక కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

యువతకు ఉపాధి లేక గల్ఫ్ దేశాలకు వలసలు.

కులవృత్తులు సాగక, ఉపాధి లేక నిరాశ చెందిన యువత గల్ఫ్ దేశాలకు వలస వెళ్తుండగా, అక్కడ ఆదేశాల వ్యాప్తంగా ఉన్న ఆంక్షలు, ఏజెంట్ల మోసాలతో తిరిగి స్వగ్రామాలకు చేరిన తర్వాత అప్పుల భారంతో నలిగిపోతున్నారని ఆయన వివరించారు. ఈ పరిస్థితులను తప్పించాలంటే కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

కార్పొరేషన్ లో ఏర్పాటు, నిధుల కేటాయింపు అవసరం.

ప్రతి కులానికి ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, పాలక మండల్లుల నియమించి, తగిన నిధులను కేటాయించాలని నరేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో ఏర్పాటు చేసిన ఫెడరేషన్ లను ఆర్థిక కార్పోరేషన్ గా మార్చాలని, బడుగు వర్గాల యువతకు 10 లక్షల వరకు పూచి కత్తులు లేకుండా వడ్డీ లేని రుణాలను బ్యాంకుల ద్వారా అందించాలన్న హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి.

రాజీవ్ యువ వికాసం పథకం కింద ఇంటర్వ్యూలు జరిపి లబ్ధిదారులను ఎంపిక చేసిన ప్రభుత్వం వెంటనే వారికి రుణాలు మంజూరు చేసి, 50 రాబోయే రోజులలో అ రుణ పరిమితిని 10 లక్షల పెంచాలని కోరారు. గతంలో కార్పొరేషన్ల ద్వారా బడుగు బలహీన వర్గాలకు 10 లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, ఇటువంటి చర్యల ద్వారానే కులవృత్తులు బతికే అవకాశం ఉందని పొలాస నరేందర్ పేర్కొన్నారు.

## అక్రమంగా ఏర్పాటు చేసుకున్న షాప్ లను తొలగింపు

## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 2**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ట్రాఫిక్ విరుద్ధంగా బ్రిడ్జి కింద షాపు లను ఏర్పాటు చేసుకొని, షాప్ లను తెలరవకుండా ఉన్న షాపులను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఫ్రీ వెండింగ్ జోన్ పరిధిలో లేని చోట్లలో అక్రమంగా షాపులను ఏర్పాటు చేసి, ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న షాపులను, వేరే వారి నుండి కిరాయికి షాప్ తీసుకొని, వాటిని తెరవకుండా ఎటువంటి అనుమతులు లేకుండా, ఎవరిని అడగకుండా షాపులను ఏర్పాటు చేసుకున్న వారి షాపులను తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ సహకరించాలని, అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆయన తెలిపారు. బ్రిడ్జి కింద వ్యాపారులు తాత్కాలింగా షాపును ఏర్పాటు చేసుకోకుండా సిమెంట్ తో నిర్మిస్తూ, శాశ్వతంగా ఏర్పాటు చేసుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్, టిపివో శ్రీధర్, టిపిబిఒ దీపిక, ఆర్ఐ భాస్కర్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్లు రామరాజు, రాజు, మాధవ్, రాజు లతో పాటు మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 2** ఏ ఐ ఆర్ ఎఫ్ జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ డి రాజేశ్వర్ అధ్యక్షతన ఆన్లైన్ నేరాలు సైబర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా హెల్ప్ ఇండియా సంస్థ వారి సౌజన్యంతో స్టేట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి శ్యామ్ అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సుకు కార్యదర్శి ఎం డి మొయినుద్దీన్, విద్యాసాగర్ ట్రెజరీ టి వెంకటస్వామి ఖాదర్ ఖాన్, శీలం మల్లేశం, కాజా మైనుద్దీన్, బి సమ్మయ్య, పరశురాములు, బి చంద్రయ్య, లక్ష్మి, రాధమ్మ, హుస్సేన్, ఎస్ పోచయ్య,శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

## శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య రాంరెడ్డి గోపాల్ రెడ్డి మేకల మల్లిబాబు యాదవ్

**ఇల్లందు ప్రతినిధి జూలై 2 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రస్తుతం రానివాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దశలవారీగా ఇండ్లతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు మంజూరు అవుతాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి అన్నారు కామేపల్లి మండలంలోని రాయగూడెం బర్లగూడెం గోవింద్రాల తదితర పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రధాన సంక్షేమ కార్యక్రమాలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన అనంతరం మాట్లాడుతూ గత %దీ=ా%





ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు వలన ఎంతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ ఉందని, గత ప్రభుత్వం ఏమి చేయలేక పోయినప్పటికీ, ప్రజలు ఎక్కడ మరిచిపోతారు అని భయంతో తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తుందని, దీనికి దీటుగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సత్తా చూపాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రవీందర్, గింజల నర్సిరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, తోటకూరి శివయ్య ధనియాకుల హనుమంతరావు మాలోత్ సరిరామ్ నాయక్ , మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్, మద్దినేని రమేష్, నల్లమోతు లక్ష్మయ్య,దమ్మాలపాటి సత్యం,చింటూ నాయక్ బొడ్డు లక్ష్మీనారాయణ బావ్ సింగ్ ఆలోత్ మోహన్, గుగులోత్ రవి, పర్మిశెట్టి సాంబయ్య లకావత్ రాములు, బానోతు ధాన్య, ఆలెం రవి గోపిరెడ్డి కోల వెంకటేశ్వర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ రజిత ఆకస్మిక తనిఖీలు.

## చందుర్తి, హనుమాజీపేట, కొనరావుపేటలోని ఉప కేంద్రాలలో తనిఖీ.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత బుధవారం రోజున జిల్లా పరిధిలోని పలు ఆరోగ్యప కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చందుర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మూడపల్లి ఉపకేంద్రం, హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారుపాక ఉపకేంద్రం, కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సుద్దాల ఉప కేంద్రాలను ప్రోగ్రాం అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా 0-5 సంవత్సరాల చిన్న పిల్లలకు సమయానికి టీకాలు వేయడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని, తల్లిదండ్రులు ఈ విషయంపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ రజిత సూచించారు. వైద్య సిబ్బంది కేంద్ర ఆరోగ్య పథకాలపై నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు.

ఈ తనిఖీలలో డాక్టర్ అంజలి, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి ఘటన దురదృష్టకరం

పటాన్ చెరువు సిగాచి పరిశ్రమలో ఘోర అగ్నిప్రమాదం చాలా దురదృష్ట కరమని, మృతి చెందిన బాధితులకు, క్షతగాత్రుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ చూపుతోందని మాజీ ఎంపీ కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు అన్నారు

పాశమైలారంలోని సిగాచి పరిశ్రమంలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పటాన్ చెరువులోని ధ్రువ ఆసుపత్రిలో మాజీ ఎంపీ హనుమంతరావు పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిగాచి పరిశ్రమంలో అగ్ని ప్రమాద దుర్ఘటన దురదృష్టకరమని ప్రభుత్వం బాధితుల కుటుంబాలను మృతుల కుటుంబాలను ఆదుకుంటుందని ఆయన అన్నారు. ముఖ్యంగా పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పరిశ్రమల యాజమాన్యాలపై ఉంటుందని అన్నారు. తరచుగా పరిశ్రమంలోని బాయిలర్స్, రియాక్టర్ తదితర ప్లాంట్స్ పర్యవేక్షించవలసి ఉందని అన్నారు.ళ సేఫ్టీ మెజర్స్ పాటించని పరిశ్రమల యాజమాన్యాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ. దేశాయిపల్లి కొత్తచెరువు పరిశీలన.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి, ( ప్రజాబలం ),** జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి కొత్తచెరువు, కట్ట పరిసరాలను బుధవారం ఉదయం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పరిశీలించారు.

స్థానిక నక్క వాగు నుంచి కొత్త చెరువులోకి వచ్చే ఫీడర్ ఛానల్ లో డి సిల్టింగ్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ కిషోర్, డివిజన్-7 ఈ ఈ ప్రశాంత్, డి ఈ ఈ సత్యనారాయణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పథకం గూర్చి అవగాహన సదస్సు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, వీర్నపల్లి, ( ప్రజాబలం ),** గిరిజన మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం పీఎం ధర్తీ. ఆభాజన జాతీయ గ్రామ ఉత్కర్ష మరియు జన భగీదరి అభియాన్ పథకం కింద రాజన్న సిరిసిల్ల జిల్లాలో వీర్నపల్లి మండలం జవహర్లాల్ నాయక్ తండ లో తేదీ02-07-2025 బుధవారం రోజున గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభివృద్ధికి అమలు చేస్తున్న పథకం గురించి అన్ని లైన్ డిపార్ట్మెంట్ల ద్వారా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్ మరియు రేషన్ మొదలగునవి అర్హులైన వారి నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఇట్టి అవగాహన సదస్సుకు ఎంపీడీవో, ఎమ్మార్వో వీర్నపల్లి మరియు వ్యవసాయ శాఖ అధికారి, జిపి స్పెషల్ ఆఫీసర్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, ఆరోగ్యశ్రీ డిపార్ట్మెంట్, డి ఆర్ డి ఏ, ఏఎంసీ చైర్మన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఫారెస్ట్ అధికారి, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సదాశివపేట గడి మైసమ్మ మందిరం 31వ బ్రహ్మోత్సవాలు



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి జులై 2(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సదాశివపేట పట్టణంలోని శ్రీ గడి మైసమ్మ మందిరం 31 బ్రహ్మోత్సవాలు ప్రారంభం బుధవారం నాడు అయ్యాయి, ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుండి సుప్రభాత ధ్వజారోహణం, 108 కళాశాల ఊరేగింపు,శ్రీ సూక్తపూర్వక అభిషేకము అలంకార పూజ,శాంతి పాఠం, పుణ్యాహవాచనము, చండీయావనము,జీర్లపల్లి వెంకటేశం దంపతుల ఆధ్వర్యంలో చేయడం నిర్వహించారు,అదేవిధంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం పూర్ణాహుతి, సుహాసిని పూజ, లలిత పారాయణం తదితర కార్యక్రమాలు చేశారు. రాత్రి 9 గంటల సమయంలో శ్రీ సంగమేశ్వర మందిర బృందం చే భజన కార్యక్రమం చేయగా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# రాజన్న ఆలయం కు సంబంధించిన వేద పాఠశాలలో చతుర్వేద స్మార్త పరీక్షలు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కు సంబంధించిన శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ - వేద పాఠశాల ద్వారా తేదీ 03-07-2025 నుండి తేదీ06-07-2025 వరకు శ్రీ పార్వతి రాజరాజేశ్వర అఖిలభారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు- చతుర్వేద స్మార్త పరీక్షలు నిర్వహించబడుచున్నవి.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com